చిన్నమండెంలో నిర్మాణంలో ఉన్న గదుల్లోనే తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం



సిమెంటు ఇస్తే.. కడ్డీలు ఇవ్వలేదు.. కడ్డీలు ఇస్తే..సిమెంటు ఇవ్వలేదు.. ఇవి రెండూ ఇచ్చినా.. నిధులు ఇవ్వలేదు.. పనులూ జరగలేదు.. ఇదీ జిల్లాలో నాడు-నేడు పాఠశాలల పరిస్థితి. జిల్లాలో ఏ పాఠశాలలోనూ పూర్తి స్థాయిలో పనులు జరగలేదు. కొన్ని పాఠశాలల్లో తరగతి గదులు లేక వరండాలలో, మరికొన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పలు పాఠశాలల్లో మౌలిక వసతులు కరువై విద్యార్థులు చదువుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం ఆంధ్రజ్యోతి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించింది.

అంతా ఆర్భాటమే...

- నిధులు ఇవ్వలేదు... పనులు చేయలేదు...
- అన్ని స్కూళ్లలోనూ అస్తవ్యస్తంగా నాడు-నేడు పనులు
- సకాలంలో సామగ్రి సరఫరా చేయని ప్రభుత్వం
- తలలు పట్టుకుంటున్న ప్రధానోపాధ్యాయులు
- రూ.కోట్లు ఖర్చు చేసినా ఉపయోగం లేని పనులు
- విద్యార్థులు, ఉపాధ్యాయులకు తప్పని తిప్పలు

ఆంధ్రజ్యోతి విజిట్

(రాయచోటి-ఆంధ్రజ్యోతి): నాడు-నేడు పనులు వైసీపీ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రచారం చేసుకున్న పథకం. ఈ పథకం ద్వారా ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తున్నామని దీని వల్ల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు విద్యాప్రమాణాలు పెంచుతామని అప్పటి ముఖ్యమంత్రి, ఇతర వైసీపీ పెద్దలు, నాయకులు గల్లీ నుంచి ఢిల్లీ వరకు జబ్బలు చరుచుకున్నారు. ఈ పనులు మొదలై ఇప్పటికి సుమారు మూడు సంవత్సరాలు దాటుతున్నా రెండు దశల్లో ఈ పనులు మొదలు పెట్టినా.. ఇప్పటికీ కనీసం ఒక స్కూల్‌లో కూడా వంద శాతం పనులు పూర్తి కాలేదు. చాలా పాఠశాలల్లో పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. పునాది దశల్లో కొన్నిచోట్ల ఉండగా.. సిమెంటు, కడ్డీలు సకాలంలో ఇవ్వకపోగా.. ఇవి ఇచ్చినా నిధులు ఇవ్వకపోవడంతో ఎక్కువ బడుల్లో.. పనులు సగం కూడా పూర్తి కాక నిర్మాణంలో ఉన్న భవనాల్లోనే తరగతులు నడుస్తున్నాయి. పలు పాఠశాలల్లో మరుగుదొడ్లు కూడా పూర్తిగా నిర్మాణం జరగలేదు. కొన్నిచోట్ల మరుగు దొడ్లకు తలుపులు విరిగిపోయాయి.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన కోసం మరుగుదొడ్లు, పాఠశాల సామాగ్రి ఎలక్ట్రికల్ సామాగ్రితో పాటు అదనపు గదుల నిర్మాణం కోసం వైసీపీ ప్రభుత్వం నాడు-నేడు పనులను ప్రారంభించింది. ఈ పనులను స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు అప్పగించారు. నిర్మాణ అవసరాలకు కావాల్సిన సామాగ్రి మాత్రం ప్రభుత్వం సరఫరా చేస్తుంది. దీంతో పాఠశాలల్లో జరగవలసిన పనుల కోసం సిమెంటు, కడ్డీలు, ఇటుకలు ప్రభుత్వం సకాలంలో సరఫరా చేయకపోవడంతో పనులు అస్తవ్యస్తంగా మారాయి. జిల్లాలో 1644 పాఠశాలల్లో ఇప్పటి వరకు రెండు దశల్లో పనులు మొదలు పెట్టారు. మొదటి దశలో 30 మండలాల్లో 605 పాఠశాలల్లో 17,326.33 కోట్ల అంచనాతో పనులు మొదలయ్యాయి. ఇప్పటి వరకు 2214.24 కోట్లు వ్యయం చేశారు. ప్రస్తుతం 60 పనులు జరుగుతున్నాయి. రెండవ దశలో 30 మండలాల్లో 1039 పాఠశాలల్లో 35,055.21 కోట్ల రూపాయల అంచనాతో పనులు మొదలయ్యాయి. ఇప్పటికి 16326.09 ఖర్చు చేశారు.

- రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, చిన్నమండెం, సంబేపల్లె, గాలివీడు, రామాపురం, లక్కిరెడ్డిపల్లె మండలాల్లో దాదాపు ఏ స్కూల్‌లోనూ వందశాతం పనులు పూర్తి కాలేదు. చిన్నమండెం మండలంలో పలుచోట్ల భవనాల నిర్మాణం పూర్తి కాక.. నిర్మాణంలో ఉన్న గదుల్లోనే తరగతులు నడుపుతున్నారు. సంబేపల్లె మండలంలో పలు పాఠశాలల్లో సిమెంటు వినియోగించకపోవడంతో అది గడ్డ కట్టింది. ఇదే పరిస్థితి నియోజకవర్గ వ్యాప్తంగా ఉంది.
- మదనపల్లె మండలంలో నాడు-నేడు మొదటి దశ పనుల్లో అవసరం లేని చోట, విద్యార్థులు తక్కువగా ఉన్న చోట కూడా తరగతి గదులు నిర్మించారు. మదనపల్లె మండలం సీటీఎం రైల్వేగేట్ సమీపంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలో ఇద్దరు ఉపాధ్యాయులు వెళ్లిపోవడంతో 78 మంది విద్యార్థులకు గానూ ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. నాలుగు, రెండు తరగతులకు ఒక ఉపాధ్యాయురాలు, మూడు, ఒకటి తరగతులకు ఒక ఉపాధ్యాయురాలు విద్యార్థులను వరండాలో కూర్చోబెట్టుకుని ఒకేసారి పాఠాలు చెబుతున్నారు. హెడ్‌మాస్టర్ టెక్ట్స్ బుక్స్ కోసం మదనపల్లెకు వెళ్లారు. మొదటి దశ నాడు-నేడు పథకం కింద నిర్మించిన రెండు తరగతి గదులు వృథాగా మారిపోయాయి. మదనపల్లె మండలం కొత్తవారిపల్లె జడ్పీ హైస్కూల్లో రూ.42 లక్షలతో నాడు-నేడు పనుల్లో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల కోసం వేర్వేరుగా మరుగుదొడ్లు నిర్మించారు. తాగునీటి ప్లాంటు కోసం పైపులైన్ బిగించిన కాంట్రాక్టర్ ఆర్వో ప్లాంటు బిగించలేదు. విద్యార్థులు ఇళ్ల నుంచి నీళ్ల బాటిల్ తెచ్చుకుని మధ్యాహ్న భోజనం తింటున్నారు. నిర్మాణం పూర్తయిన భవనాలకు పెయింట్లు అసంపూర్తిగానే ఉన్నాయి.
- రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాలలో పాఠశాలలో జరిగిన నాడు-నేడు పనులు అన్నీ అసంపూర్తిగా ఉన్నాయి. ఆర్భాటం ఎక్కువ, ఆచరణ తక్కువ అన్నట్లు నాడు-నేడు పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. రాజంపేట మండలంలో 46 పాఠశాలల్లో రూ.3.8 కోట్లతో చేపట్టిన పనులు ఇప్పటి వరకు 40 శాతం కూడా పూర్తి కాలేదు. రాజంపేట పట్టణంలోని మన్నూరు ఉన్నత పాఠశాలలో ఇప్పటికీ భవనం పూర్తి కాలేదు. 1.80 కోట్ల రూపాయలతో ప్రారంభించిన పనులు 20 శాతం కూడా పూర్తి కాలేదు.
- పుల్లంపేట మండలంలో 2.48 కోట్లతో పనులు జరుగుతున్న పనులు మొత్తం అసంపూర్తిగా ఉన్నాయి. ఇక్కడ విద్యార్థులకు కనీసం మరుగుదొడ్లు కూడా పూర్తి కాలేదు. అనంతంపల్లె ఉన్నత పాఠశాలలో 40 శాతం పనులు కూడా కాలేదు. ఇక్కడ మరుగుదొడ్లు కూడా లేవు. రైల్వేకోడూరు బాలికల ఉన్నత పాఠశాలకు రూ.80 లక్షల నిధులు విడుదల చేశారు. అందులో ఇప్పటి వరకు రూ.35 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. పాఠశాలలో 900 మంది విద్యార్థులుండగా కేవలం 9 మాత్రమే మరుగుదొడ్లు ఉన్నాయి. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వంటగది లేక రేకుల షెడ్డులో వంట చేస్తున్నారు. ఆర్వో ప్లాంటు కూడా నిరుపయోగంగా ఉంది.
- సుండుపల్లె మండలం జి.రెడ్డివారిపల్లె, రాయవరం ఉన్నత పాఠశాలల్లో పనులు అసంపూర్తిగా ఉన్నాయి. పాఠశాల ఆవరణలోనే సిమెంటు, కడ్డీలు, గ్రానైట్, కంకర నిరుపయోగంగా ఉంది. సిమెంటు వాడకపోవడంతో గడ్డకట్టింది. రాయవరం ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.
- వీరబల్లి మండలంలో 13 పాఠశాలల్లో పనులు జరుగుతుండగా 70 శాతం కూడా పూర్తి కాలేదు. ఉర్దూ స్కూల్‌లో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. నిధులు లేకపోవడం వల్లే ఈ పనులు జరగలేదని అధికారులు చెబుతున్నారు. ఒంటిమిట్ట మండలంలో 19 పాఠశాలల్లో 2.5 కోట్లతో పనులు జరుగుతుండగా 16 స్కూళ్లలో అసంపూర్తిగా ఉన్నాయి. పెనగలూరు, నందలూరు, చిట్వేలి, ఓబులవారిపల్లె మండలాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది.

ఆర్వో ప్లాంట్ కోసం ఎదురు చూస్తున్నాం

-మోహన్, ప్రధానోపాధ్యాయుడు, కొత్తవారిపల్లె జడ్పీ హైస్కూల్, మదనపల్లె



మా హైస్కూల్‌లో పైపులు బిగించారు. కానీ ఆర్వో ప్లాంటు బిగించలేదు. మూడు నెలలుగా ఈ ప్లాంటు కోసం ఎదురు చూస్తున్నాం. విద్యార్థుల కోసం వాటర్ క్యాన్లు తెచ్చి పెడుతున్నాం. పాఠశాల మెయిన్ బోర్డుకు పెయింట్లు వేయలేదు కాంట్రాక్టర్‌కు చెప్పి చెప్పి అలసిపోయి మేమే పెయింట్ వేసి నేమ్ బోర్డు రాయించాలని అనుకుంటున్నాము.

50 శాతం పనులు పూర్తి కాలేదు

- పరిమళ, ప్రధానోపాధ్యాయురాలు, మన్నూరు



రాజంపేట పట్టణం మన్నూరు ఉన్నత పాఠశాలకు నూతన భవన నిర్మాణాలకు రూ.1.80 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే ఇప్పటి వరకు 50 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. త్వరతిగతిన ఈ పనులను పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము. కొన్ని ఇబ్బందులు వల్ల ఈ పనులు పూర్తి చేయలేకపోయాము.

నిధులు ఇవ్వరు.. పనులు జరగవు

- గోపాల్‌నాయుడు, అడవికమ్మపల్లె, సంబేపల్లె



అడవి కమ్మపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులు జరుగుతున్నాయి. కడ్డీలు, సిమెంటు ప్రభుత్వం సరఫరా చేస్తుండడంతో కడ్డీలు ఉంటే.. సిమెంటు ఉండదు.. సిమెంటు ఉంటే.. కడ్డీలు ఉండవు.. అన్నీ ఉంటే.. పనులు చేసేందుకు డబ్బులు ఉండవు. దీంతో మూడు సంవత్సరాలుగా పాఠశాల భవనం నిర్మాణం పూర్తి కాలేదు. పిల్లల కోసం మరుగుదొడ్ల పనులు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి.



సంబేపల్లె మోడల్ స్కూల్ గోడౌన్‌లో గడ్డకట్టిన సిమెంటు



కలకడ మండలం ఎర్రయ్యగారిపల్లెలో పునాదులకే పరిమితమైన జడ్పీ హైస్కూల్ భవనం

విరబూసిన బ్రహ్మకమలాలను చూపుతున్న జమాల్‌బాషా



విరబూసిన బ్రహ్మకమలాలు

- ఒకే మొక్కకు 42 పుష్పాలు

తంబళ్లపల్లె, సెప్టెంబరు 24: హిమాలయ ప్రాంతాల్లో ఎక్కువగా వికసించే బ్రహ్మకమలాలు తంబళ్లపల్లెలో విరబూశాయి. ఒకటి..రెండు కాదు ఏకంగా ఒకే మొక్కకు సుమారు 42 బ్రహ్మకమలాలు వికసించి స్థానికులను కనువిందు చేస్తున్నాయి. తంబళ్లపల్లె మండల కేంద్రంలోని వెంకటేశ్వరవీధికి చెందిన జమాల్‌బాషా, జ్యోతి దంపతుల ఇంటి ఆవరణలో సోమవారం రాత్రి ఒకే మొక్కకు 42 బ్రహ్మకమలాలు విరబూశాయి. ఈ ఏడాదిలో ఇప్పటికి మూడుసార్లు ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరులో బ్రహ్మకమలాలు పూశాయని.. ఆగస్టులో ఏకంగా సుమారు 100 పూలకు పైగా పూసినట్లు వారు తెలిపారు. మదనపల్లెలో సుమారు 10 సంవత్సరాల క్రితం స్నేహితుల వద్ద మొక్క తీసుకొచ్చి పెరట్లో నాటానని, ఐదు సంవత్సరాల నుంచి ఎక్కువగా పూలు పూస్తోందని తెలిపారు. ఈ వికసించిన బ్రహ్మకమలాలను స్థానికంగా ఉన్న ఆలయాలకు ఇవ్వడంతో పాటు తమ ఇంట్లో దేవుళ్లకు పెట్టి పూజలు చేస్తున్నట్లు వారు తెలిపారు. బ్రహ్మకమలాలను స్థానికులు ఆసక్తిగా తిలకిస్తూ పలువురు సెల్‌ఫోన్లలో ఫొటోలు తీసుకుంటూ సంబరపడుతున్నారు.

గంజాయి అరికట్టేందుకు చర్యలు

- ప్రణాళికల ప్రకారం గంజాయిపై ప్రత్యేక నిఘా
- కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్



సూచనలిస్తున్న కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్

ములకలచెరువు, సెప్టెంబరు 24: గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. ములకలచెరువు పోలీస్‌స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని మంగళవారం తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు జిల్లాల్లోనూ కార్యాచరణ ప్రణాళికల ప్రకారం గంజాయి వాడకం ఎక్కడ ఉందో అక్కడ ప్రత్యేక నిఘా పెట్టి పట్టుకుంటున్నామన్నారు. ముఖ్యంగా గంజాయి వాడుతున్న విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను పిలిపించి మందలించి పంపుతున్నామని తెలిపారు. విశాఖపట్నం ప్రాంతాల నుంచి వ్యాపారులు గంజాయి తీసుకొచ్చి రిటైలర్స్‌కు సప్లయ్ చేస్తున్నారన్నారు. గంజాయి వాడకం ఎక్కడ ఎక్కువగా ఉందో అక్కడ నిఘా పెట్టడంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. మైనర్లు ద్విచక్రవాహనాలు నడపకుండా కళాశాలలు, పాఠశాలల వద్దకు వెళ్లి మధ్యాహ్న భోజన విరామ సమయంలో అవగాహన కల్పించాలని ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నామన్నారు. తనిఖీల్లో ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, మదనపల్లె డీఎస్పీ కొండయ్యనాయుడు, సీఐ రాజరమేష్, ఎస్ఐ గాయత్రి పాల్గొన్నారు.

జిల్లాలో పలువురు తహసీల్దార్ల బదిలీ

రాయచోటి(కలెక్టరేట్), సెప్టెంబరు 24: జిల్లాలో పలువురు తహసీల్దార్లను బదిలీ చేస్తు జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎ.శ్రీనివాసులును గాలివీడు తహసీల్దార్‌గా, జె.భాగ్యలతను గాలివీడు నుంచి కలెక్టరేట్‌కు, బి.నరేంద్రకుమార్‌ను బి.కొత్తకోటకు, ఎస్.మహబూబ్‌చాంద్‌ను రాజంపేట నుంచి రైల్వేకోడూరుకు, బి.శ్రీధర్‌రావును బి.కొత్తకోట నుంచి ఓబులవారిపల్లెకు, జి.రవిని కలెక్టరేట్‌లోని మేజిస్టీరియల్ సెక్షన్‌కు, ఎస్.పీర్‌మున్ని ఓబులవారిపల్లె నుంచి రాజంపేటకు బదిలీ చేశారు. మరో 52 మంది డిప్యూటీ తహసీల్దార్లను బదిలీ చేశారు.

కొత్త చెరువు కబ్జాపై విచారణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కురబలకోట, సెప్టెంబరు 24: మండలంలోని ఎర్రబల్లి పంచాయతీ కంటేవారిపల్లె సమీపంలోని కొత్త చెరువు కబ్జాపై రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. మంగళవారం ఆంధ్రజ్యోతిలో కంటేవారిపల్లె సమీపంలో కొత్త చెరువు కబ్జా శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిల్లా అధికారులు విచారణ చేసి నివేదిక అందజేయాలని మండల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. దీంతో రెవెన్యూ అధికారులు చెరువుకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన నివేదికను తయారు చేసి జిల్లా అధికారులకు అందజేయనున్నారు.

ఏపీయూఎఫ్ఐడీసీ సభ్యుడిగా పంతగాని

- నా పదవిని పార్టీ కోసం కష్టపడే వారికి ఇవ్వండి : పంతగాని



రైల్వేకోడూరు(రూరల్), సెప్టెంబరు 24: ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీయూఎఫ్ఐడీసీ) సభ్యుడిగా పంతగాని నరసింహ ప్రసాద్‌ను నియమించారు. కాగా తనకు ఇచ్చిన పదవిని పార్టీ కోసం కష్టపడే వారికి ఇవ్వాలని, తన మీద నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ఈ పదవిని స్వీకరించేందుకు సిద్ధంగా లేనని టీడీపీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ తెలిపారు. పదవులు లేకున్నా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. పార్టీలో తనకు ఇచ్చిన స్థానంలో ఆనందంగా ఉన్నానని పేర్కొన్నారు. తనకు కేటాయించిన పదవికి న్యాయం చేయలేనని ఈ పదవిని తిరస్కరిస్తున్నట్లు తెలిపారు.

సివిల్ సప్లైస్ కార్పొరేషన్ సభ్యురాలిగా పర్వీన్‌తాజ్



బి.కొత్తకోట, సెప్టెంబరు 24: ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ బోర్డు సభ్యురాలిగా బి.కొత్తకోటకు చెందిన ఎస్ఎం పర్వీన్‌తాజ్‌ను నియమించారు. బి.కొత్తకోట మండల జడ్పీటీసీగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన పర్వీన్‌తాజ్ ప్రస్తుతం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పనిచేస్తున్నారు. గత ఎన్నికలలో హిందూపురం పార్లమెంటరీ పార్టీ పరిశీలకురాలిగా పనిచేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రముఖ మహిళా నాయకురాలిగా పార్టీలో గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ తనను గుర్తించి సివిల్‌సప్లైస్ కార్పొరేషన్ సభ్యురాలిగా నియమించినందుకు ధన్యవాదాలు. సీఎం చంద్రబాబు ఏ బాధ్యతలు అప్పగించినా దానికి వందశాతం న్యాయం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

పీలేరు, కలికిరిలలో 51 పరిశ్రమలు

- భూమి కేటాయింపునకు ప్రభుత్వం ఆమోదం
- సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు

కలికిరి, సెప్టెంబరు 24: పీలేరు, కలికిరిలలో పరిశ్రమల కోసం సేకరించిన భూముల్లో మొత్తం 51 పరిశ్రమల ఏర్పాటు కోసం ఏపీఐఐసీ కేటాయించిన భూములకు మంగళవారం ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇందులో పీలేరులో 49, కలికిరిలో 2 పరిశ్రమలున్నాయి. ఏపీఐఐసీ పరిశ్రమల కోసం సేకరించి పెట్టుకున్న భూముల నుంచి పరిశ్రమల ఏర్పాటు కోసం ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆయా పరిశ్రమల స్థాయి, పెట్టుబడులు, ఉపాధి ఉద్యోగాల కల్పన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని పారిశ్రామికవాడల్లో సిద్ధంగా ఉన్న భూములను కేటాయిస్తుంది. పీలేరు, కలికిరిలో ఈ విధంగా గతంలో సేకరించి పెట్టిన దాదాపు రెండు వేల ఎకరాలు పరిశ్రమల స్థాపన కోసం అందుబాటులో ఉన్నాయి. అందులో పరిశ్రమలు ఏర్పాటు చేసే ఆసక్తి ఉన్న వారికి తక్కువ ధరతో భూములు కేటాయిస్తుంది. ఏదైనా పరిశ్రమకు 50 ఎకరాలలోగా అవసరమైతే ఏపీఐఐసీ ముందస్తుగానే కేటాయించి ఆ తరువాత ప్రభుత్వం నుంచి ఆమోదం పొందాల్సి ఉంటుంది. అదే 50ఎకరాల పైబడి కేటాయించాల్సి వస్తే ముందుగానే ప్రభుత్వం ఆమోదం పొంది ఆ తరువాత కేటాయించాల్సి ఉంటుంది. ప్రస్తుతం 51 పరిశ్రమలకు కేటాయించింది 50 ఎకరాల్లోగా ఉన్నందున ముందుగానే ఏపీఐఐసీ భూములు కేటాయించి ఆమోదం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలకు పంపింది. స్టేట్ ల్యాండ్ అలాట్‌మెంట్ కమిటీ ఈ ప్రతిపాదనలను ఆమోదించి ప్రభుత్వానికి తుది ఆమోదానికి సిఫారసు చేసింది. ఏపీఐఐసీ ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం భూముల కేటాయింపులకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు పరిశ్రమలశాఖ కార్యదర్శి యువరాజ్ మంగళవారం ఆదేశాలిచ్చారు.

రూ.1880 కోట్లతో 198 పరిశ్రమలు

రాష్ట్రంలో ఏపీఐఐసీకి అందుబాటులో ఉన్న భూముల్లో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకొచ్చిన పారిశ్రామికవేత్తలకు తిరుపతి, అన్నమయ్య, కడప జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల్లో మొత్తం 198 పరిశ్రమలకు భూములు కేటాయించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మొత్తం రూ.1880 కోట్లతో 4275 మందికి ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో 123 ఎకరాలు కేటాయించారు. అయితే ఈ పరిశ్రమలన్నీ ఓ మోస్తరు సామర్థ్యమున్న చిన్నపాటివే. కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఈ చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందజేయనుంది. పీలేరు పారిశ్రామికవాడలో 49 పరిశ్రమలకు గానూ 6.86 ఎకరాలు, కలికిరి పారిశ్రామికవాడలో రెండు పరిశ్రమలకు 4.31 ఎకరాలు కేటాయించారు. ఒక్కో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమ కోసం కనిష్ఠంగా రూ.25 లక్షల నుంచి గరిష్ఠంగా రూ.5 కోట్ల వరకు పెట్టుబడులు పెడుతున్నారు. ఈ లెక్కన పీలేరులో 49 సూక్ష్మ, చిన్న పరిశ్రమల కోసం రూ.27.15 కోట్లు, కలికిరిలో రెండు పరిశ్రమల కోసం రూ.5.47 కోట్లు పెట్టుబడులతో ప్రతిపాదనలున్నాయి. పీలేరులో పరిశ్రమల ద్వారా 623 మందికి, కలికిరిలో 90 మందికి ఉద్యోగాలు లభించనున్నట్లు ఏపీఐఐసీ పేర్కొంది.



కలికిరి సమీపంలోని తాటిగుంటపల్లె పారిశ్రామికవాడ భూములు

అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుకే సాధ్యం

- దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ
- భూసమస్యలకు త్వరలో శాశ్వత పరిష్కారం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

గాలివీడు, సెప్టెంబరు 24: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుకే సాధ్యమని ఆయన నాయకత్వంలోనే ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకుపోతుందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని గోపనపల్లెలో ఇది మంచి ప్రభుత్వం ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల నుంచి ఇది మంచి ప్రభుత్వం అనిపించుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చి మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్‌పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. దీపావళికి అర్హులైన ప్రతి మహిళకు ఇంటికి మూడు సిలిండర్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కోట్లాది మంది రైతులు ఉరి వేసుకునే విధంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి రైతులను ఆదుకున్నామని తెలిపారు. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసేందుకు వారికి ఐదు నుంచి పది లక్షల వరకు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వెలిగల్లు నుంచి అన్ని గ్రామాలకు తాగునీటితో పాటు సాగునీరు అందించడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మండలం అభివృద్ధిలో వెనుకబడి ఉందని, ఈ ప్రాంతంలో త్వరలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే బాధ్యత తమదేనని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు గీదర ఈశ్వర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కేడెం లక్ష్మయ్య, మాజీ డీలర్ మిట్టపల్లి వెంకట్రమణారెడ్డి, మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్, పరీద్‌బాషా, ప్రభాకర్‌నాయుడు పాల్గొన్నారు.

రూ. కోట్లు వెచ్చించినా నెరవేరని లక్ష్యం

● 'నాడు- నేడు'తో ప్రభుత్వ పాఠశాలలకు ఒరిగింది సున్నా.. ●అసంపూర్తిగా పనులు ● సకాలంలో అందని నిర్మాణ సామగ్రి ● గడ్డకట్టిన సిమెంటు

రాజంపేట/ రైల్వేకోడూరు/ సంబేపల్లె, సెప్టెంబరు 24: నాడు-నేడు పేరుతో గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయించినా అందుకు తగినట్లు ఏ పాఠశాలలోనూ వసతులు ఒనగూరలేదు. పలు పాఠశాలల్లో గదుల నిర్మాణం పూర్తి కాక, ఉన్న గదులు సరిపోక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు, తాగునీరు, వంటగదులు లాంటి కనీస సౌకర్యాలు కరువయ్యాయి. కొన్ని చోట్ల భవనాల నిర్మాణం పూర్తయినా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న ఉద్దేశంతో అక్కడున్న విద్యార్థులను సమీప పాఠశాలలకు తరలించడంతో ఆయా పాఠశాలల భవనాలు నిరుపయోగంగా మారాయి.



అడవికమ్మపల్లి జడ్పీ హైస్కూల్‌లో అసంపూర్తిగా అదనపు గదులు



సుండుపల్లె: జి.రెడ్డిపల్లె పాఠశాలలో గడ్డకట్టిపోయిన సిమెంటు

రాయచోటి మండలంలో నాడు- నేడు రెండవ విడతలో 56 పాఠశాలలు ఎంపిక కాగా, రూ. 7.586 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అందులో రూ 2.322 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. సంబేపల్లె మండలంలో రెండవ విడత కింద 40 పాఠశాలలు మంజూరుకాగా, అందులో 5 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాలు, 17 అంగన్ వాడీ కేంద్రాలుండగా ఏ ఒక్కటీ పూర్తి నిర్మాణానికి నోచుకోలేదు. చిన్నమండెం మండలం దిగువగొట్టివీడు జడ్పీ ఉన్నత పాఠశాలకు రూ. 90 లక్షలు మంజూరు కాగా, ఇప్పటికీ కిటికీలు, తలుపులు లేని గదులు దర్శనమిస్తున్నాయి.చిన్నగొల్లపల్లి పాఠశాలలో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. రామాపురం మండలంలో కనీస మౌలిక వసతులు కరువయ్యాయి. రాయచోటి మున్సిపల్ పాఠశాలలో తరగతి గదులు తక్కువగా ఉండటంతో పూర్తి కాని భవనంలోనే తరగతులు నిర్వహి స్తున్నారు. గాలివీడు మండలంలో చాలా చోట్ల పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వందశాతం పూర్తి చేసుకున్న పాఠశాలలు లేవన్నారు. కూటమి ప్రభుత్వంలో అయినా నిధులు మంజూరు చేసి బిల్లులు చెల్లించి పనులు పూర్తి చేసి విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు.

రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాల్లో..

రాజంపేట మండలంలోని మన్నూరు ఉన్నత పాఠశాలలో భవన నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. నాడు-నేడు పథకంలో రూ.1.80 కోట్లు వెచ్చించినా 50 శాతం పనులు పూర్తి కాలేదు. దీంతో ఇరుకు గదుల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని 46 పాఠశాలల్లో రూ. 38 కోట్ల వ్యయంతో ప్రారంభమైన నాడు-నేడు పనులు 50 శాతం కూడా పూర్తి కాకపోవడంతో అన్ని పాఠశాలల్లోను విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పుల్లంపేట మండలంలోని అనంతంపల్లె ఉన్నత పాఠశాలకు రూ. 43.51 లక్షలు మంజూరైనా, కనీసం మరుగుదొడ్లు కూడా సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని 24 పాఠశాలలకు రూ.2.48 కోట్లు మంజూరు కాగా, 30 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. వీరబల్లె మండలంలోని ఉర్దూ పాఠశాలలో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. కస్తూర్బా పాఠశాల భవనంపనులు పిల్లర్ల స్థాయిలోనే ఆపేశారు. మొత్తం 13 పాఠశాలల్లో పనులు జరుగుతుండగా 70 శాతం కూడా పూర్తి కాలేదు. ఓబులవారిపల్లె మండల కేంద్రంలో అన్ని పాఠశాలల్లో పనులు జరుగుతుండగా 50 శాతం పనులు కూడా పూర్తి చేయకపోవడంతో ఇరుకు గదుల్లో విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారు. సుండుపల్లె మండలంలోని జి.రెడ్డివారిపల్లె, రాయవరం ఉన్నత పాఠశాలల్లో పనులు ఆపివేయడంతో మంజూరైన సిమెంట్ బస్తాలు గడ్డ కట్టిపోయాయి. స్టీలు, కంకర నిరుపయోగంగా పడి ఉన్నాయి. రాయవరం ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం పూర్తికాకపోవడంతో ఇబ్బందులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని 22 పాఠశాలల్లో నాడు నేడు పనులు జరుగుతుండగా ఎక్కడా 50 శాతం పనులు పూర్తి కాలేదు. రైల్వేకోడూరు బాలికల ఉన్నత పాఠశాలకు 80 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా రూ. 35 లక్షలుమాత్రమే ఖర్చు చేశారు. 900 మంది విద్యార్థులకు కేవలం 9 బాత్‌రూంలు మాత్రమే ఉండడంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. వంటగది లేక రేకుల షెడ్లలో వంట చేస్తున్నారు. ఆర్వో ప్లాంటు కూడా నిరుపయోగంగా ఉంది. మండలంలోని 73 పాఠశాలల్లో పనులు అసంపూర్ణంగా ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి విజిట్

చిట్వేలి మండలంలో 21 పాఠశాలల్లో 9 తొమ్మిది పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తయ్యాయి. ఒంటిమిట్ట మండలంలో 19 పాఠశాలల్లో 2.50 కోట్లతో నాడునేడు పనులు జరుగుతున్నాయి. అందులో 3 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. సిమెంటు కొరత, నిధులలేమితో పనులు ఆలస్యమవు తున్నట్లు ఎంఈవో వెంకటసుబ్బయ్య తెలిపారు. నందలూరు, నాగిరెడ్డిపల్లె, టంగుటూరు, పొత్తపి, లేబాక ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పెనగలూరు, చక్రంపేట, నల్లపురెడ్డిపల్లె ఉన్నత పాఠశాలల్లో పనులు సంబంధిత ఉపాధ్యాయుల ద్వారానే చేయిస్తుండడం, నిధులు సక్రమంగా రాకపోవడం వంటి కారణాలతో పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

నెయ్యి కల్తీపై విచారణ చేయాలి

రైల్వేకోడూరు(రూరల్) సెప్టెంబరు 24: తిరుమల లడ్డు వివాదంపై విచారణ చేయించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ లడ్డులో మాత్రమే కల్తీ జరగడం లేదని నిత్యవసర సరుకుల్లో కూడా కల్తీ ఉందని తెలిపారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కల్తీ వ్యవహారంలో నిజాలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. కూటమి నాయకులు రాజకీయాలు పక్కన పెట్టి రాష్ట్ర పాలనపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు, జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోపు క్రిష్టప్ప, సాంబశివ, జ్యోతి, చిన్నయ్య, సుమిత్రమ్మ, టిఎల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ అసెస్మెంట్ క్యాంపునకు విశేష స్పందన

చిట్వేలి, సెప్టెంబరు 24 : దివ్యాంగుల సహాయ ఉపకరణాల మంజూరుకోసం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మెడికల్ అసెస్మెంట్ క్యాంపునకు 108 మంది దివ్యాంగులు హాజరయ్యారు. తమ సర్టిఫికెట్లను సమర్పించి పేర్లు నమోదు చేసుకున్నారు. విద్యాశాఖ అధికారులు కోదండనాయుడు, ఈశ్వరయ్య, ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తమరెడ్డి, ఆశిష్ కుమార్, వరుణ్, సుబ్రమణ్యంరెడ్డి, రాజు, ప్రత్యేక ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, శిరీషా పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ మంజూరు

పుల్లంపేట, సెప్టెంబరు 24 : మండల పరిధిలోని రెడ్డిపల్లె పంచాయతీ రెడ్డిపల్లె పేటలో మినరల్ వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు టీడీపీ బీసీ నాయకులు రొంపిచర్ల మురళి తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేశారని, ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మంత్రి మండిపల్లి

చిన్నమండెం, సెప్టెంబరు 24: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అధికారుల సూచనలు, సలహాలు పాటించి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం చిన్నమండెం మండలం మల్లూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేస్తోందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటానికి రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. రైతులకు సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ అందజేయడంతోపాటు, విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందజేస్తామన్నారు. ఎటువంటి భూ సమస్యలు ఉన్న తమకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం 80 శాతం సబ్సిడీపై ఉలవలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జిల్లా అధికారి చంద్రానాయక్, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రెడ్డివారిపల్లెలోని తమ నివాసంలో మంత్రి నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలు ఉదయం 6 గంటలకే మంత్రి ఇంటి ముందు బారులు తీరారు. మంత్రి ప్రతి సమస్యను ఓర్పు, సహనంతో విని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మండలంలోని తొట్టికాడ కుర్వపల్లి వండాడి గ్రామంలో రాతిగుండు కింద నలిగి మృతి చెందిన గౌనిపల్లి మల్లయ్య అంత్య క్రియల్లో మంత్రి పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



చిన్నమండెం: మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

సుండుపల్లె: మండల వ్యవసాయశాఖ అధికారి మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రం 1, 2, 3ల్లో ఎంపీపీ రాజమ్మ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.

లక్కిరెడ్డిపల్లె: చౌటపల్లె రైతుభరోసా కేంద్రంలో ఘన జీవామృతం తయారీపై ఏవో రమేష్‌బాబురావు రైతులకు అవగాహన కల్పించారు

రామాపురం: మండలంలోని గోపగుడిపల్లె, కల్పనాయునిచెరువు రైతు సేవా కేంద్రం పరిధిలో ఏవో నాగమణి ఆధ్వర్యంలో వరి, వేరుశనగ పొలాలు సందర్శించారు. పైర్లను ఆశించిన చీడపీడల నివారణ చర్యలను వివరించారు.

పుల్లంపేట: మండలంలోని బావికాడపల్లెలో ఏవో శ్రీకర్ ఉద్యానవనశాఖ సహాయ అధికారి ప్రవీణ్ సాగులో మెళకువలు తెలియజేశారు.

సిద్దవటం : పెద్దపల్లి, శివునిపల్లె గ్రామాల్లో పసుపు పొలాలను వ్యవసాయాధికారులు పరిశీలించారు. సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి నివారణ చర్యలు తెలియజేశారు.

నేను తప్పు చేసినా నిలదీయండి: సుగవాసి

రాజంపేట, సెప్టెంబరు 24 : నారా చంద్రబాబునాయుడు పాలనలో ఎవరు తప్పులు చేసినా శిక్షార్హులేనని, తాను తప్పు చేసినా నిలదీయండని రాజంపేట నియోజకవర్గ సీనియర్ టీడీపీ నాయకుడు సుగవాసి బాలసుబ్రమణ్యం వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే తప్పు చేసినా వెను వెంటనే సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మంగళవారం రాజంపేట పట్టణంలోని రామ్‌నగర్, ఊటుకూరులో నిర్వహించిన మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన నియోజకవర్గ ఇన్‌చార్జిల సమావేశానికి తనను ఆహ్వానించారన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య ప్రాజెక్టును పునర్నిర్మించాలని, బాధితులను ఆదుకోవాలని, రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని, నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విన్నవించానన్నారు. పులివెందులలో ఏనాడూ టీడీపీ గెలవకపోయినా అక్కడి ప్రజలు, రైతులను దృష్టిలో ఉంచుకుని సాగునీరందించిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. రాజంపేటలో ఓటమి పాలైనా, ఇచ్చిన హామీల అమలుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. రాజంపేటలో రాజకీయ అనిశ్చితి త్వరలో వీడిపోతుందన్నారు. రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, మండల మాజీ అధ్యక్షుడు నాగా సుధాకర్ రెడ్డి, పార్లమెంట్ లీగల్‌సెల్ అధ్యక్షుడు టి.లక్ష్మీనారాయణ, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ, పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షుడు సంజీవరావు, మాజీ సర్పంచ్ ఎం లక్ష్మీనరసయ్య, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు, జనసేన నాయకులు రామా శ్రీనివాస్, భువనగిరిపల్లె నాయకులు టైల్స్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



ఊటుకూరు గ్రామసభలో ప్రసంగిస్తున్న సుగవాసి బాలసుబ్రమణ్యం

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd.Rajampet Branch, Rajampet Post & Mandal, Annamaiah Dist. A.P. I hereby given the public notice that **Smt. shaik Shameem W/o Masthan Valli,** Door No. 10/47-1, Neelipalle Village, Nandalur Post, Mandal, Annamaiah Dist. A.P. 516 129, applied for a loan from my clients Finance Ltd., by mortgaging the schedule mentioned property which stands in his name. If anybody has got any objections with regard to the schedule mentioned property, file their objections before my clients Office or in my Office within 07 days of this publication, failing which loan will be sanctioned and issued to the applicant. **SCHEDULE**: The site is situated at Kadapa Dist. Siddavatam Sub Dist. Siddavatam Mandal, Machupalle Grama Panchayat, Machupalle Grama Polam in Sy.No. 92/1, Plot No. 18 in an extent of Ac. 0.06 cents 20 Chadarapu Links or 0.024 (H) out of Ac. 1.49 cents out of Ac. 1.53 cents out of Ac. 2.58 cents of Vacant Site. **Boundaries :** East : Road to Plot, West : Others Site, North : Plot No.17 and others site, South : Plot No.19, **Measurements of the site** : East to West : Northern Side : 138 Links or 27.76 Mtrs., Southern Side : 142 Links or 28.57 Mrs., North to South: Both Sides : 43 links or 8.65 Mtrs. Total an extent of 0.06 cents or 20 chadarapu links or 291.38 Chadarapu Gajamulu with right in rastha situated in eastern side plot.

S. KRISHNA KUMAR, M.A., B.L.
S. GIREESH KUMAR, M.Tech. LLM
Advocates, Rajampet

మొక్కలతో ఆరోగ్యమైన భవిష్యత్

నందలూరు, సెప్టెంబరు 24 : ప్రతిఒక్కరు మొక్కలు నాటడం వల్ల ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందుకోవచ్చునని బీజేపీ పార్లమెంట్ అధ్యక్షులు సాయిలోకేష్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడి పుట్టినరోజు సందర్భంగా ఆడపూరు గ్రామంలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పార్టీ రాష్ట్ర నాయకులు మస్తానయ్య ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థులతో కలిసి సాయిలోకేష్ బీజేపీ నాయకులతో కలిసి మంగళవారం చెట్లు నాటారు.

ఔషధ మొక్కల పెంపకంపై అవగాహన

సిద్దవటం, సెప్టెంబరు 24: వృక్షాలు పర్యావరణాన్ని ఆరోగ్యవంతంగా, నివాస యోగ్యంగా చేస్తాయని వృక్ష శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ హరికొండయ్య తెలిపారు. సిద్దవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏకలవ్య ఫౌండేషన్, షిర్డీసాయి ఎలక్ట్రికల్ వారి ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శ్రీరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీల్లో సమస్యలను పరిష్కరించండి

● జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి...

రాయచోటి (కలెక్టరేట్) సెప్టెంబరు 24: కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ పడవద్దని కలెక్టర్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌తో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడు తూ...కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యా యులు విద్యార్థుల సమస్యలపై ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని, అలాగే మౌలిక సదుపాయాలపై శ్రద్ధ చూపాలన్నారు. అన్నమయ్య జిల్లాలో మొత్తం 22 కేజీబీవీలున్నాయిని, 2023-24లో పదవ తరగతిలో 86 శాతం ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. ఇంటర్‌మీడియట్‌లో కూడా 64 శాతం ఉత్తీర్ణత సాధించా మన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ అధికారులు తప్ప, బయటి వ్యక్తులు పాఠశాలలోనికి అనుమతించరాదన్నారు. ఈ మధ్య లక్కిరెడ్డిపల్లిలో జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకుని అలాంటి సంఘటనలు జిల్లాలో ఎక్కడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరుగుదొడ్లు, మంచినీరు, అహారం ,తదితర అంశాలలో రాజీ పడవద్దని , మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.



మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చామకూరి



విద్యార్థులు సేవాభావం అలవరుచుకోవాలి

నందలూరు, సెప్టెంబరు 24 : విద్యార్థులు సేవాభావాన్ని అలవరుచుకోవాలనే ఉద్దేశంతో జాతీయ సేవాపథకం ఏర్పాటు చేశారని రాజంపేట స్పెషల్ జుడిషియల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. జాతీయ సేవా పథకం దినోత్సవం సందర్భంగా నందలూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఆయన మాట్లాడారు.

వీరబల్లి: మండల కేంద్రంలో ప్రిన్సిపాల్ అజ్మతుల్లా, ప్రోగ్రాం ఆఫీసర్లు రఘురామయ్య, భాస్కర్ మాట్లాడుతూ ప్రతి వలంటీరు సమాజంపై బాధ్యతతో వ్యవహరించాలన్నారు.

లక్కిరెడ్డిపల్లి: విద్యతో పాటు సమాజసేవ కూడా ఎంతో అవసరమని వెంకటేశ్వర జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి సూచించారు. ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా కాలేజి ప్రాంగణాన్ని శుభ్రం చేశారు,

ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీ

రాజంపేట టౌన్, సెప్టెంబరు 24 : స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా రాజంపేట అన్నమాచార్య యూనివర్సిటీలో మంగళవారంఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎల్. ఓబుళపతి, ఎన్‌సీసీ అధికారి దీప్తి, ఫిజికల్ డైరెక్టర్ నాగముని ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, గుండ్లూరు సమీపంలోని చెయ్యేరులో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ, డీన్ ఎం.సుబ్బారావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

మహిళా సమాఖ్య సభ్యులకు శిక్షణ

చిన్నమండెం, సెప్టెంబరు24: స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం రైతు సాధికార సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య సభ్యులకు ప్రకృతి వ్యవసాయంపై రెండురోజులు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు . ప్రకృతి వ్యవసాయంపై వారికి అవగాహన కల్పించారు. దీంతో మండల సమాఖ్యలు ఆర్థికంగా బలపడటంతో పాటు వారి కుటుంబ సభ్యుల శ్రేయస్సు మెరుగుపడుతుందన్నారు.

భవిష్యత్తులో ప్రతి గ్రామానికి తారురోడ్డు

● ఎమ్మెల్యే అరవ శ్రీధర్

చిట్వేలి, సెప్టెంబరు 24 : భవిష్యత్తులో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తారురోడ్డు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, నియోజకవర్గ ఇన్‌చార్జి ముక్కా రూపానంద రెడ్డి తెలిపారు. చిట్వేలి - రైల్వేకోడూరు మధ్య 15 కిలో మీటర్ల డబుల్ రోడ్డు నిర్మాణానికి మంగళవారం శ్రీరామాపురం వద్ద భూ మి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రజల సమస్యలను తమ దృష్టికి తెచ్చే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.



వినతిపత్రాలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వేకోడూరు(రూరల్): ఇది మంచి ప్రభుత్వం ప్రతి ఒక్కరు ఆదరించాలని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి కోరారు. మండలంలోని అనం తరాజుపేట పంచాయతీలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యాక్రమంలో మాట్లాడుతూ మంగంపేట ఏపీఎండీసీలో స్థానిక యువత కు ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. మంగళవారం మండలంలోని ఓబనపల్లె గ్రామంలోని రైతు సేవ కేంద్రం వద్ద పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పొలం పిలుస్తుంది గోడపత్రాలను అవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి , ఏడీఏ కే.కవిత, ఏడీఏహెచ్ సురేష్‌రాజు, ఉద్యాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త సందీప్ నాయక్, ప్రభాకర్ రెడ్డి ఏన్డీయే నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సీజీఎఫ్‌తో ఆలయాల అభివృద్ధి

గాలివీడు, సెప్టెంబరు 24: శిథిలావస్థకు చేరిన దేవాలయాలను సీజీఎఫ్ నిధులతో అభివృద్ధి చేయనున్నట్లు దేవదాయ ధర్మాదాయశాఖ జిల్లా అధికారి విశ్వనాథం తెలిపారు. మండలంలోని పూలుకుంట చౌడేశ్వరి, కోదండ రామ, చెన్నారాయుడుస్వామి ఆలయాలు బోరెడ్డిగారిపల్లెలోని రామాలయం, అరవీడు ఆంజనేయస్వామి దేవాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దేవాలయాల్లో. ధూపదీప నైవేద్యాల కోసం దరఖాస్తులు వస్తున్నాయని, 50 ఏళ్లకు పైబడి ఎలాంటి ఆదాయ వనరులు లేని దేవాలయాలకు మాత్రమే ధూప దీప నైవేద్యం వర్తిస్తుందన్నారు. అనంతరం చౌడేశ్వరి ఆలయంలో అర్చకుల వివాదంపై గ్రామస్తులను విచారించారు. ఆయన వెంట ఈవో వెంకట్రమణారెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్థసారథిరెడ్డి, టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, సాయిప్రసాద్‌రెడ్డి, శివశంకర్, వీరాంజనేయులు, బాలాజీ, అర్చకులు సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీలకు భూములు పంచాలి

పుల్లంపేట, సెప్టెంబరు 24 : మండల పరిధిలోని రంగంపల్లె పంచాయతీలో సర్వే నంబరు 585లో వంద ఎకరాల ప్రభుత్వ భూమిని ఎస్టీలకు పంపిణీ చేయాలంటూ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పండుగోల మణి మంగళవారం సబ్‌కలెక్టర్ వైఖోం నిధియాదేవికి వినతిపత్రం అందజేశారు. నిరుపేదలైన ఎస్టీలకు ప్రభుత్వ బంజరు భూములను పంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రసాద్, జయరామయ్య, రమణయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు..

పోటీతత్వంతోనే ప్రతిభకు గుర్తింపు

సంబేపల్లె, సెప్టెంబరు24 : పోటీపడి చదివినప్పుడే ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు అన్నారు. మంగళవారం ఉదయం సంబేపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నీటి సమస్యలు- పరిష్కారాలు అనే అంశం మీద అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి, కూలర్స్ హరినాధరాజు, తెలుగుదేశం నాయకులు మూడే జయరాం అఖండ నాయక్, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, రీసోర్స్ టీచర్స్ రెడ్డెన్న, రెడ్డెయ్యరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లెను కరువు మండలంగా ప్రకటించాలి

లక్కిరెడ్డిపల్లె సెప్టెంబరు 24; లక్కిరెడ్డిపల్లె మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె, చౌటపల్లె, అనంతపురం గ్రామాల్లో ఖరీఫ్‌లో సాగుచేసిన వేరుశనగ పైరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 1926 ఎకరాల్లో ఎండిపోతోందని, ఆయా భూముల వివరాలు ఈ క్రాప్ బుకింగ్‌చేసి పంట నష్ట వివరాలు అంచనాలు వేసి జిల్లా స్థాయి అధికారలకు పంపించాలని ఆయన మండల వ్యవసాయ అధికారులను కోరారు. గ్రామాల్లో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం మండలాలన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు.

వికసిత్ భారత్ కోసం బీజేపీ సభ్యత్వం

నందలూరు, సెప్టెంబరు 24 : వికసిత్ భారత్ కోసం బీజేపీ సభ్యత్వ నమోదు చేస్తున్నట్లు భారతీయ జనతాపార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సాయిలోకేష్ తెలిపారు. మండలంలోని దుర్గాపురంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మస్తానయ్య ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలోకేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడమే లక్ష్యమన్నారు.బీజేపీ రాజంపేట కోకన్వీనర్ డాక్టర్ అరిగె రాంప్రసాద్, బీజేపీ రాష్ట్ర మైనార్టీ నాయకులు షబ్బీర్‌అహ్మద్, బీజేపీ సీనియర్ నాయకులు విఠలాచార్య, కోడూరు ఆదినారాయణ, పఠాన్ మెహర్‌ఖాన్, గంగాధర్, జయచంద్రరెడ్డి, గ్రామ ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

చిన్నమండెం, సెప్టెంబరు24: స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయంపై మహిళా సమాఖ్య సభ్యులకు రైతు సాధికార సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రైతు సాధికార సంస్థ అధికారులు చంద్రశేఖర్, సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో గ్రామ సంఘాలు, మండల సమాఖ్యలు ఆర్థికంగా బలపడటంతో పాటు వారి కుటుంబ సభ్యుల శ్రేయస్సు మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రెడ్డెమ్మ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

డేంజర్ జోన్ వాసులతో ఎండోమెంట్ అధికారుల సమావేశం

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 24 : మండలంలోని మంగంపేట డేంజర్‌జోన్ కింద నష్టపోయిన కాపుపల్లె, హరిజనవాడ, అరుంధతివాడ ప్రజలతో, మండల అధికారులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని దేవాలయాలకు సంబంధించిన నమూనాలను ఎండోమెంట్ అధికారులు గ్రామపెద్దలకు తెలియజేశారు. టీడీపీ సీనియర్ నాయకులు అనుమలగుండం చంద్రమోహన్, గునిపాటి రాయుడు, బీజేపీ నాయకులు రామసుబ్బారెడ్డి, సుదర్శన్‌రెడ్డి మార్పులు చేర్పులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, ఏపీఎండీసీ సీపీవో సుదర్శన్‌రెడ్డి, తహసీల్దారు పీర్‌మున్నీ, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మహేష్, గునిపాటి వేణుగోపాల్, చరణ్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బేటీ బచావో.. బేటీ పడావోపై అవగాహన

చిట్వేలి, సెప్టెంబరు 24 : సాయివికాస్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నైతిక విలువలు, బేటీ బచావో బేటీ పడావోలపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ తిరుమలరెడ్డయ్య మాట్లాడుతూ విద్యార్థుల మధ్య నైతిక విలువలు నేటి సమాజంలో తీసుకోవాల్సిన రక్షణ చర్యలను గురించి వివరించారు. ముఖ్యంగా ఆడపిల్లలు చెడు స్పర్శ, మంచి స్పర్శ గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాయితీపై పంపిణీకి ఉలవలు సిద్ధం

సంబేపల్లె, సెప్టెంబరు24: ఖాళీగా ఉన్న భూముల్లో సాగు చేయుటకు 80 శాతం రాయితీతో ఉలవలు అందజేస్తామని వ్యవసాయశాఖ అధికారి కిశోర్‌నాయక్ తెలి పారు. మంగళవారం నారాయణరెడ్డిగారిపల్లె, మోటకట్ల గ్రామాల్లో వేరుశనగ పంటను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వేరుశనగ నీటి ఎద్దడిని తట్టుకోవడానికి ఒక లీటరు నీటిలో 20 గ్రాములు యూరియా కలిపి పిచికారీ చేయాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సందీప్‌కుమార్‌రెడ్డి, అంకిత పలువురు రైతులు పాల్గొన్నారు.

మేలైన సాగు పద్ధతులతో అధిక దిగుబడులు

పెనగలూరు, సెప్టెంబరు 24 : రైతులు మేలైన సాగు పద్ధతులు ఉంచుకొని సేంద్రియ విధానాల్లో సాగుచేస్తే మంచి దిగుబడులు సాధించవచ్చునని పెనగలూరు మండల వ్యవసాయాధికారి పవన్ సూచించారు. మంగళవారం కోమంతరాజపురం రైతు సేవా కేంద్రం పరిధిలో నారాయణనెల్లూరు గ్రామంలో పంటల దిగుబడులపై రైతులకు అవగాహన కల్పించారు.

పౌష్టికాహార లోపంతో ఇద్దరు చిన్నారులు మృతి



చిన్నారులను పరిశీలిస్తున్న వైద్యసిబ్బంది

సిద్దవటం, సెప్టెంబరు 24: పౌష్టికాహారం లోపంతో నీరసించి ఇద్దరు చిన్నారులు చనిపోయినట్లు వైద్య సిబ్బంది తెలిపారని కుటుంబీకులు తెలిపారు. ఇటీవల కొందరు సంచార జీవనం సాగించేవారు బొగ్గుడివారిపల్లె పంచాయతీ నిర్మలగిరి కాలనీ (కడప - రేణిగుంట జాతీయ రహదారి పక్కన) పూరిగుడిసె ఏర్పాటు చేసుకున్నారు. గత రాత్రి నుంచి ఇద్దరికీ అధిక జ్వరం వస్తోందని ఇంట్లో ఉన్న పెద్దమ్మాయి సమీప గ్రామస్థులకు తెలపడంతో గ్రామస్థులు అందించిన సమాచా రంతో బొగ్గుడివారిపల్లె సచివాలయ ఆరోగ్య కార్యకర్త ఆశావర్కర్, 104 వైద్యసిబ్బంది అక్కడికి వెళ్లి పరిశీలించగా బాలికలు అప్పటికే మరణించి ఉన్నారు. శరీరం పైన ఎలాంటి గాయాలు లేవని ఇద్దరూ పౌష్టికాహారం లోపంతో నీరసించడంతో, ఆరోగ్యం చెడిపోయి చనిపోయినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కాగా వీరు వచ్చేసమయానికి తల్లిదండ్రులు ప్లాస్టిక్ వస్తువులు సమకూర్చుకోవడానికి, భిక్షాటన కోసం మాధవరం గ్రామంలోకి వెళ్లినట్లు సమాచారం. సంబంధిత ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్, వైద్యసిబ్బంది ఆ ప్రాంతంలో విజిట్ చేసి బాధితులకు హెల్త్ సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. చుట్టుపక్కల ప్రజలకు రక్తపూతల నమూనాలు సేకరించి ఆ ప్రాంతంలో విజిట్ చేయాలని ఆ ప్రాంతీయులు వైద్య సిబ్బందిని కోరారు.

హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవ శిక్ష

ఆస్తి కోసం తండ్రిని హత్య చేసిన కొడుకు కోడలు

తొమ్మిదేళ్ల కిందటి కేసులో తీర్పు వెల్లడి

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 24: ఆస్తి కోసం తొమ్మిదేళ్ల కిందట తండ్రిని హత్య చేసిన కేసులో నిందితులు ముద్దం శెట్టి శివప్రసాద్, మైలారం జగన్నాథ్ (కోడలుతమ్ముడు) కోడలు సుప్రజకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఒక్కొక్కరికి రూ.4 లక్షల వంతున జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు సెకండ్ ఏడీజే కోర్టు తీర్పు నిచ్చింది. వివరాల్లోకి వెళితే... ముద్దం శెట్టి వెంకట సుబ్బయ్య కడపలో లక్ష్మీభవన్ హోటల్ నిర్వహిస్తుండేవాడు. ఈయనకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె వున్నారు. పెద్ద కొడుకు నాగరాజుకు సుప్రజతో వివాహమైంది. నాగరాజు ఇంటి సమస్యలతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆతరువాత హోటల్ నిర్వహణను వెంకటసుబ్బయ్య కోడలు సుప్రజకు అప్పగించారు. సుప్రజ హోటల్‌లో పనిచేసే మరొకరితో వివాహేతర సంబంధం నెరుపుతున్నట్లు గ్రహించిన వెంకటసుబ్బయ్య కోడలు సుప్రజను హైద్రబాదులో వుంటున్న తన రెండో కుమారుడు శివప్రసాద్ వద్దకు పంపాడు. అక్కడా మరిది శివప్రసాద్ సుప్రజ వివాహేతర సంబంధం నెరిపింది. అప్పటికే హైదరాబాదులో ఉంటున్న వెంకట సుబ్బయ్య కుమార్తె రాజేశ్వరి తన అన్న వదిన విషయమై సుప్రజను తీవ్రంగా మందలించింది. తండ్రి వెంకటసుబ్బయ్యకు విషయం తెలిపింది, తరువాతి పరిణామాలతో కోడలు సుప్రజల 6ఎకరాల పొలాన్ని తన వాటా ఆస్తిని పంచి ఇవ్వాలని మామ వెంకటసుబ్బయ్యను కోరింది. మరిది శివప్రాద్, తమ్ముడు జగన్నాథ్‌తో కలిసి మామను చంపాలని నిర్ణయించుకున్నారు. 2014 డిసెంబరు 12న ముదిరెడ్డిపల్లె పొలాల్లో వున్న వెంకటసుబ్బయ్యను ఆయన గెస్ట్ హౌస్‌లోనే వేటకొడవళ్లతో నరికి చంపారు. తోటమాలి జి మహేష్ ఫిర్యాదు మేరకు మైదుకూరు అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశారు. ఈకేసులో కోర్టు శిక్ష విధించింది. ఇందుకు మైదుకూరు అర్బన్ సీఐ సయ్యద్ హషం కోర్టు కానిస్టేబుల్ నాగరాజు కానిస్టేబుల్ రాజశేఖర్ కృషి చేసినట్లు తెలిపారు. నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు సిబ్బందిని ఎస్పీ హర్ష వర్ధన్ రాజు అభినందించారు.

కారు, ఆటో ఢీ - ఇద్దరు మృతి

కమలాపురం రూరల్, సెప్టెంబరు 24: భైరవేశ్వర స్వామి గుడి వద్ద కారు, ఆటో ఢీకొనడంతో ఆటో డ్రైవరు షేక్ హసన్ (35) అక్కడికక్కడే మృతి చెందగా ఆటోలో ఉన్న మరో వ్యక్తి ప్రతాప్‌రెడ్డి చికిత్స పొందుతూ మృతి చెందాడు. కడప నుంచి ఎర్రగుంట్ల వైపు కడ్డీలు వేసుకుని ఆటో వెళుతోంది. ఎర్రగుంట్ల నుంచి కడప వైపు వస్తున్న కారు పందిళ్లపల్లె భైరవేశ్వర స్వామి గుడి వద్ద ఆటోను ఢీకొంది. ఆటో డ్రైవరు అక్కడికక్కడే మృతి చెందగా ఆటోలో ప్రయాణిస్తున్న ప్రతాప్‌రెడ్డి, దాసరి రవి, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. గాయపడిన ప్రతాప్‌రెడ్డిని ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. రవి కమలాపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఏఎస్ఐ వెంకటరమణ కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కడప రిమ్స్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు....

వల్లూరు, సెప్టెంబరు 24: కడప - తాడిపత్రి ఈత చెట్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో జె.బాబు (25) మృతి చెందినట్లు స్థానికులు, పోలీసులు తెలిపారు. పాపాఘ్నినగర్ వాసి బాబు కడప వైపు వస్తుండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. వల్లూరు పోలీసులు సంఘటనా స్థలంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. బాబు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు.

బొలెరో ఢీకొని విశ్రాంత ఉపాధ్యాయుడు....



లక్కినేని ఓబయ్య మృతదేహం

పోరుమామిళ్ల, సెప్టెంబరు 24: బొలెరో వాహనం ఢీకొనడంతో విశ్రాంత ఉపాధ్యాయు డు లక్కినేని ఓబయ్య (80) మృతి చెందాడు. కలసపాడు మండలం పుల్లారెడ్డిపల్లెకు చెందిన బొలెరోలో డ్రైవరు కిరణ్‌కుమార్ కొమరోలు నుంచి పోరుమామిళ్లకు వస్తూ ఈదుళ్లపల్లె వద్ద ఓబయ్యను ఢీకొన్నాడు. దీంతో తీవ్ర గాయాలబారిన పడిన అతన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. మృతుని మనవడు కిశోర్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి...

చెన్నూరు, సెప్టెంబరు 24: చిన్నమాచుపల్లె హైవేపై మంగళవారం రాత్రి రోడ్డు దాటుతున్న గొరిగె రాము (47) మృతి చెందాడు. కడపలో పూల అంగడిలో పనిచేసే ఆయన రోజూ రామనపల్లె నుంచి కడపకు వెళ్లి తిరిగి వచ్చేవాడు. మంగళవారం రాత్రి కడప నుంచి ఆటోలో వచ్చి చిన్నమాచుపల్లె వద్ద రోడ్డు దాటుతుండగా కడప నుంచి మైదుకూరు వెళ్లే అంబులెన్స్ ఢీకొంది. దీంతో రాము అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని కడప రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉండడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజలు కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి...

ముద్దనూరు సెప్టెంబరు24: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కుచేరుపల్లి రాజా మంగళవారం మృతి చెందినట్లు ఏఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. సింహాద్రిపురం మండలం కోవరంగుట్టపల్లి వాసి రాజా ఈనెల 17న భార్య లహరితో ఆటోలో చిలమకూరుకు వెళ్లి స్వగ్రామానికి తిరుగు ప్రయాణ మయ్యారు. పెద్దదుద్యాల వద్ద పంది అడ్డం రావడంతో ఆటో డ్రైవర్ పందిని తప్పించబోయి అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన రాజాను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని సోదరుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

న్యాయం చేయకపోతే ఉద్యమానికి శ్రీకారం

ఆశాల గ్రీవెన్స్‌లో ఆశా యూనియన్ నేతలు

కడప (మారుతీనగర్) సెప్టెంబరు 24: ఆశా కార్యకర్తల సమస్యలకు న్యాయం చేయని పక్షంలో అక్టోబ రు మొదటి వారం నుంచి ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు ఆశా వర్కర్స్ యూనియన్ స్పష్టం చేసింది. ఆశా కార్యకర్తల సమస్య ల పరిష్కారం కోసం జిల్లా వ్యా ప్తంగా కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సుభాషిణి, జిల్లా గౌరవాధ్యక్షుడు గుంటి వేణుగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశా గ్రీవెన్స్‌కు ఆశాల నుంచి స్పందన కరువైందన్నారు. సంబంధం లేని పనులు చేయించడం విడ్డూరంగా వుందన్నారు. ఇటు రాజకీయ నేతలు, అటు ప్రాథమిక ఆరో గ్య కేంద్రం అధికారులు అదనపు పని చేయాలని వేధింపులకు గురిచేస్తున్న తీరు బాధాకర మన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో ఎఫ్ఆర్ఎస్ పెట్టడాన్ని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ఆశాలకు న్యాయం జరిగే లా చూడాలన్నారు. ఏఐటీయూసీ నేతలు బాదుల్లా, సుబ్బరాయుడు, మునయ్య, ఆశా యూనియన్ నాయకురాలు అమ్ములు, శోభారాణి, అనసూయ పాల్గొన్నారు.

సర్వతోముఖాభివృద్ధికి కృషి

'ఇది మంచి ప్రభు త్వం' సభలో ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

పోరుమామిళ్ల, సెప్టెంబరు 24: నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, టీడీపీనేత రితీష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పోరుమామిళ్ల పంచాయతీ ఆవరణలో ఎంపీడీఓ ప్రసాదరావు అధ్యక్షతన నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం'లో వారు మాట్లాడుతూ వంద రోజుల పాలనలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమ పాలన అందించారన్నారు. వంద రోజుల్లోనే పెన్షన్ పెంచారని, ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రద్దు చేశారని, మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లకు ఆరువేల పోస్టులను గుర్తిస్తే టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 16వేల డీఎస్సీ పోస్టులపై తొలి సంతకం చేశారన్నారు. డ్వాక్రా మహిళలకు రూ.5లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటిన్లను ప్రారంభించారన్నారు. వైసీపీ ప్రభుత్వం అవినీతి అక్రమాలు భూకబ్జాలు చేయడానికి సమయం కేటాయించిందన్నారు. నియోజకవర్గంలో భూకబ్జాలు ఎక్కువగా జరిగాయని, అన్యాక్రాంతమైన ప్రతి ఎకరాను స్వాధీనం చేసుకుని పేదలకు న్యాయం చేస్తామన్నారు. వైసీపీ హయాంలో ఆక్రమణకుల గురైన భూములు, పొలాలు, ప్రభుత్వ భూములు అన్నింటినీ రికవరీ చేస్తామన్నారు. పోరుమామిళ్ల ప్రధాన రహదారి బిల్లులు వచ్చినా కాంట్రాక్టర్లు తిరిగి పనులు ప్రారంభించని కారణంగా రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, తిరిగి ఆ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాంట్రాక్టరు కనబడకుండా అజ్ఞాతంలో ఉన్నాడని, ఎక్కడున్నా బయటికి తీసుకు వచ్చి పనులు పూర్తిచేయిస్తామ న్నారు. పోరుమామిళ్ల పంచాయతీ అభివృద్ధికి రూ.60లక్షలు నిధులు కేటాయించామని మరిన్ని నిధులు విడతల వారీగా చేస్తామన్నారు. వెలుగోడు ద్వారా పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన మండలాలకు, తెలుగుగంగ నీరందని ప్రాంతాలకు నీరందించి రైతును ఆదుకుంటామన్నారు. బ్రహ్మంసాగర్ ద్వారా ఇప్పటికే నీరు వదిలామని, దాదాపు 200 చెరువులకు నీరందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో రైతులు, ప్రజలకు సాగు, తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటామన్నారు. కార్యక్రమంలో కూటమి నేత బొజ్జా రోశన్న, పోరుమామిళ్ల మేజరు పంచాయతీ సర్పంచ్ యన మల సుధాకర్, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసరు విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి వెంకటసుబ్బయ్య, టీడీపీ, జనసేన బీజేపీ కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంటాడిన మృత్యువు

లగేజి వ్యాను - పల్సర్ బైకు ఢీకొనడంతో ఒకరు మృతి - మరొకరికి తీవ్రగాయాలు

నేడు కువైత్‌కు వెళ్లాల్సి ఉండగా ప్రమాదం



వెంకటేశ్వర్లు మృతదేహం

పుల్లంపేట, సెప్టెంబరు 24: రెండు రోజుల్లో కువైత్‌కు వెళ్లాల్సిన గన్నేరు వెంకటేశ్వర్లు(32)ను మృత్యువు వెంటాడింది. జీవనోపాధి నిమిత్తం కువైత్‌కు వెళ్లాల్సిన ఫ్లైట్ మిస్ అయింది. కాగా మళ్లీ బుధవారం కువైత్ వెళ్లేందుకు టిక్కెట్ బుక్ చేసుకుని ఇంటికి వస్తుండగా ప్రమాదానికి గురై మృతి చెందాడు. వివరాల్లోకెళితే....

పుల్లంపేట మండలం దిగువరెడ్డిపల్లె అరుంధతీవాడకు చెందిన గన్నేరు వెంకటేశ్వర్లు అలియాస్ చంటి భార్యతో కలిసి కువైత్‌లో పనిచేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇతని ముగ్గురు పిల్లలను తన తండ్రి వద్ద వదిలి భార్యతో కలిసి కువైత్ వెళ్లాడు. భార్య అక్కడ ఉండగానే పిల్లలను చూసేందుకు నెల కిందట ఇంటికి వచ్చాడు. రెండు రోజుల కిందట కువైత్ వెళ్లేందుకు టిక్కెట్ బుక్ చేసుకున్నాడు. ఉదయం విమానం ఎక్కాల్సి ఉండగా సాయంత్రం చెన్నైకి బయలుదేరారు. తీరా అక్కడికి వెళ్లేసరికి విమానం ఉదయమే అని తెలుసుకుని తిరిగి ఇంటికి వచ్చేశాడు. వెంటనే బుధవారం వెళ్లేందుకు టిక్కెట్ బుక్ చేసుకున్నాడు. మంగళవారం సాయంత్రం ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లెకు చెందిన తన బంధువు శివరాంతో కలిసి పల్సర్‌బైకుపై పుల్లంపేటకు వచ్చాడు. పుల్లంపేటలో పని ముగించుకుని మోటారు బైకును వాటర్ సర్వీ సింగ్ చేయించుకుని కొద్ది దూరం వెళ్లేసరికి కడప - చెన్నై రహ దారిపై సీతారాంపేట వద్ద ఓవర్‌టేక్ చేస్తూ వచ్చిన లగేజి వ్యాను బలంగా ఢీకొంది. దీంతో పల్సర్ బైకుపై ఉన్న వెంకటేశ్వర్లు, శివరాంలు బైకు సహా ఎగిరి కంపచెట్లలో పడ్డారు. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లుకు తలపై బలమైన గాయమైంది. శివరాం కూడా తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన ఇద్దరినీ పోలీసులు రాజం పేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వెంకటేశ్వర్లు మృతిచెందాడు. శివరాం తీవ్రంగా గాయపడడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. పుల్లంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకటేశ్వర్లు మృతిచెందడంతో రెడ్డిపల్లె అరుంధతీవాడలో విషాదఛాయలు అలముకున్నాయి.

జిల్లాలో 20 మంది మండల సర్వేయర్ల బదిలీ

కడప(కలెక్టరేట్), సెప్టెంబరు 24: సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా 20 మంది మండల సర్వేయర్లను బదిలీ చేస్తూ భూములు, కొలతల రికార్డులశాఖ రాష్ట్ర డైరెక్టర్ శ్రీకేష్ బి.లత్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. లక్ష్మీనారాయణ(ఎర్రగుంట్ల)ను చాపాడుకు, గుణశేఖర్(రాజుపాలెం)ను జమ్మలమడుగు, రామాంజనేయులు(కడప)ను పోరుమామిళ్ల, ఎం.సూర్యప్రకాష్ (కడప)ను జీఎస్ఎస్(తిరుపతి), శివారెడ్డి(వేంపల్లి)ని చక్రాయపేట, సర్వేశన్ (వల్లూరు)ను కడప, చంద్రశేఖర్(కడప)ను రాయచోటికి, శివకుమార్ (గోపవరం) కడప అర్బన్‌కు, వేణుగోపాల్(ఒంటిమిట్ట)ను కడప డీఎస్ఎల్ఓకు, లక్ష్మీప్రసన్న(జమ్మలమడుగు)ను యర్రగుంట్లకు, గంగయ్య(పెండ్లిమర్రి)ను వేంపల్లికి బదిలీ చేశారు. సుబ్బన్న(చక్రాయపేట)ను జీఎస్ఎస్(కడప), హరిప్రసాద్(కడప జీఎస్ఎస్)ను వల్లూరు, వెంకటలక్ష్మి (కడప)ని ప్రొద్దుటూరుకు, విజయభాస్కర్(బి. కోడూరు)రాజుపాలెంకు, హేమసుందర్‌ను (జీఎస్ఎస్ యూనిట్-2) అనంతపురానికి, ఖాజాహుసేన్(టీజీపీ)ను జిల్లా కార్యాలయానికి, వెంకటరమణను (జీఎస్ఎస్ యూనిట్-3) పలమనేరు (చిత్తూరు), శ్రీనివాసన్(కడప) ఖాజీపేటకు, అరుణకుమారిని జీఎస్ఎస్ యూనిట్-1 (తిరుపతికి) బదిలీలు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

లైసెన్స్ లేకుండా టపాసులు అమ్మరాదు

కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి (కలెక్టరేట్) సెప్టంబర్ 24: జిల్లాలో అనుమతులు లేకుండా టపాసులు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లో అధికారులతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్ అనంతరం వారు మాట్లాడుతూ- లైసెన్సు వున్నవారు మాత్రమే టపాసులు అమ్మాలని, లైసెన్సు లేక పోతే అమ్మడం కుదరదని వారు స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో అమ్ముకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మదనపల్లి, రాజంపేట, సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నదియాదేవి, రాయచోటి ఆర్‌డీఓ రంగస్వామి, అగ్నిమాపక అధికారులు, పోలీసు అధికారులు, వ్యాపారులు పాల్గొన్నారు.

మెరుపుదాడిలో 15 మంది అరెస్ట్

రాజంపేట టౌన్, సెప్టెంబరు 24: రాజంపేట డివిజనల్ ఫారెస్ట్ పరిధిలోని సానిపాయ అటవీ ప్రాంతంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు మెరుపుదాడులు చేసి 15 మంది స్మగ్లర్లను పట్టుకుని వారి నుంచి నాలుగు కార్లు, రంపాలు, గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం టాస్క్‌ఫోర్సు ఇన్ చార్జి ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో సుండుపల్లె నుంచి కొలిమిమిట్ట వైపు కూంబింగ్ నిర్వహిస్తుండగా నాలుగు కార్లలో దిగుతూ స్మగ్లర్లు కనిపించారు. వారిని చుట్టుముట్టగా కొందరు పారిపోగా 15 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇందులో 11 మంది తమిళనాడు రాష్ట్రం ఏలూరుకు చెందిన వారు కాగా నలుగురు అన్నమయ్య జిల్లాకు చెందిన వారు ఉన్నట్లు తెలిపారు. వారు వాడిన కార్లు, రంపాలు, గొడ్డళ్లను, ఒక మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రావెల్స్ యజమానులు తమ కార్లను అద్దెకు ఇచ్చేముందు అన్ని విషయాలు విచారించి ఇవ్వాలన్నారు. స్మగ్లింగ్ లాంటి ఉపయోగించే వారికి ఇస్తే వారూ బాధ్యులవుతారని హెచ్చరించారు.

చోరీపై స్పదించని పోలీసులు

చర్యలు తీసుకోవాలని భాధితుడి పిర్యాదు

కడపక్రైం సెప్టెంబరు24: దుకాణంలోని బంగారం, నగదును చోరీ చేశారని ఫిర్యాదు చేసినా సీఐ పట్టించుకోవడంలేదని షేక్ జిలానీ బాషా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ప్రొద్దుటూరులోని శ్రీనివాస నగర్ వాసులు షేక్ జిలానీ బాషా కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం డీపీఓ గ్రీవెన్ సెల్‌లో చేసిన ఫిర్యాదుపై వివరాల్లోకెళితే... తాను 30 ఏళ్లగా ప్రొద్దుటూరులోని శేషగారి వీధిలో బంగారు పనిచేసుకుంటూ జీవిస్తున్నాడు. ఆగస్టు 25న స్నేహితుడితో కలిసి బయటకు వెళ్లి తిరిగి 15 నిమిషాల్లో అంగడికి వచ్చేలోపే తన షాపులో ఉన్న 309గ్రాముల బంగారు నగలు, రూ50వేలు నగదును అపహరించారని, అనుమానితులుపై టూటౌన్ సీఐకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయిన ఆయన పట్టించుకోవడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. నెలరోజుల నుంచి తిరుగుతున్నా తన పిర్యాదును స్వీకరించడంలేదని బంగారు, నగదు చోరీలో నిందితులను గుర్తించి తగు న్యాయం చేయాలంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు.

విజయవాడ బాధితులకు చెక్కు అందజేత

వల్లూరు, సెప్టెంబరు 24: వేదాస్ పాఠశాల యాజమాన్యం తమ విద్యార్థుల ద్వారా, యాజమాన్యంతో కలిపి వేదాస్ రిలీఫ్‌ఫండ్ ద్వారా విజయవాడ వరద బాధితులకు రూ.3.50 లక్షలు చెక్కును మంగళవారం కలెక్టరు లోతేటి శివశంకర్‌కు అందించినట్లు పాఠశాల వైస్ ప్రెసిడెంట్ దిలీప్ రెడ్డి తెలిపారు. వీరి వెంట పాఠశాల ప్రిన్సిపాల్ ధీరజ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కమలాపురం రూరల్, సెప్టెంబరు 24: అప్పాయపల్లె, గాంధీ నగర్ వాసి ఇరుగడి చిన్నబాబు మంగళవారం ఆత్మహత్యకు యత్నించాడు. చిన్న బాబు లిక్కర్‌లో పురుగుల మందు కలిపేసుకుని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా కడప రిమ్స్‌కు తరలించినట్లు సమాచారం.

విద్యార్థులకు క్రీడలు కూడా అవసరమే

- క్రీడాపోటీలను తనిఖీ చేసిన డీఈఓ శివప్రకాష్‌రెడ్డి ఐపీఈ భానుమూర్తిరాజు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వ్యాయామ విద్య సంచాలకులు భానుమూర్తిరాజు

రాయచోటిటౌన్, సెప్టెంబరు24: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రం మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నియోజకవర్గ స్థాయి జిల్లా స్కూల్ గేమ్స్ క్రీడలను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలతో మానసిక స్థితి పెరుగుదల, శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయి ఎంపికలకు అర్హులు కావాలని ఆయన సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్‌రెడ్డి, స్కూల్‌గేమ్స్ క్రీడల కోఆర్డినేటర్ జగదీశ్వరయ్య మాట్లాడారు.

క్రీడాపోటీలను తనిఖీ చేసిన ఐపీఈ

మాసాపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన స్కూల్ గేమ్స్ క్రీడలను మంగళవారం రాష్ట్ర వ్యాయామ విద్యా సంచాలకులు భానుమూర్తిరాజు పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా పూర్తి సౌకర్యాలను కల్పించాలని ముఖ్యంగా తాగునీటి వసతి, ప్రథమ చికిత్స సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని, విద్యార్థినీ, విద్యార్థులను తీసుకువచ్చిన ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తిరిగి తల్లిదండ్రులకు అప్పజెప్పాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మెన్ ఆనంద్ బాబు, మాసాపేట వార్డు కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్‌ప్రసాద్, కారంశెట్టి గిరిబాబు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరాజు, అమర్‌నాథ్‌రెడ్డి, ఇతర వ్యాయామ ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్త కమిటీ సభ్యులు హాజరవాలి

రాజా ఫౌండేషన్ ట్రస్టు వివాదంపై విచారణలో ఆర్డీఓ




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసులు

ప్రొద్దుటూరు టౌన్, సెప్టెంబరు 24: పాత కమిటీ సభ్యులు హాజరై తమ సమస్యలను వివరించి సహకరించాలని జమ్మలమడుగు ఆర్డీఓ శ్రీనివాసులు సూచించారు. రాజాఫౌండేషన్ వివాదంపై జమ్మలమడుగు ఆర్డీఓ నేతృత్వంలోని కమిటీ మంగళవారం తహసీల్దారు కార్యాలయంలో విచారించింది. రాజాఫౌండేషన్ ట్రస్టు పాత కమిటీ ఛైర్మన్ ఎం.రాధా, సీఈఓ కవిత, తదితరులు హాజరయ్యారు. కొత్త కమిటీ నిర్వాహకులు గైర్హాజరయ్యారు. విచారణ అనంతరం విలేకరులతో ఆర్డీఓ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టామని, రాజాఫౌండేషన్ ట్రస్టు వివాద పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పాత కమిటీ సభ్యులు తమ వద్దనున్న ఆధారాలు ఆర్డీఓకు సమర్పించారు. కొత్త కమిటీ సభ్యులు హాజరై తమ సమస్యలను వివరించి సహకరించాలన్నారు. మైలవరం డాడీహోంలో ఉన్న బీఎడ్ కళాశాల గడువు ముగుస్తోందని, దానికి అవసరమైన డాక్యుమెంట్లు కొత్త కమిటీ నిర్వాహకుల వద్ద ఉన్నాయని, వాటిని తిరిగి ఇప్పించాలని కోరారు. డాడీహోం, పూజాస్కూల్, పూజా కిడ్స్ స్కూల్ నిర్వహణ, సిబ్బంది వేతనాలపై ఇరువర్గాలతో చర్చిస్తామన్నారు. డాడీహోంకు ప్రభుత్వం 40 ఎకరాలు కేటాయించిందని, అందువలన వివాదాస్పద సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. గైర్హాజరైన కమిటీ నిర్వాహకులతోను చర్చించి వారి అభిప్రాయం కూడా తెలుసుకుంటామని, అనంతరం కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని తెలిపారు. కమిటీ కోఆపరేటివ్ అధికారి సుభాషిని, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి, తహసీల్దారు గంగయ్య, ఎంఈఓ సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్టీయూ బీటెక్ ఫలితాలు విడుదల

పులివెందుల రూరల్, సెప్టెంబరు 24: పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో బీటెక్ రెండు, మూడో సంవత్సరాల రెండో సెమిస్టర్ రెగ్యులర్ ఫలితాలు విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అరుణకాంతి, వైస్ ప్రిన్సిపాల్ జీవీ సుబ్బారెడ్డి తెలిపారు. పరీక్ష ఫలితాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు. కార్యక్రమంలో పరీక్ష కేంద్ర విభాగాల అధిపతులు తదితరులుపాల్గొన్నారు.



CHANGE OF NAME
I, YANAMALA KRISHNAIAH (OLD NAME), Resident of D.NO.1/62-A, YADAVA STREET, UPPARAPALLE, CHENNUR MANDAL, YSR Dist. - 516162, A.P. Here by declare that I have changed my name as YANAMALA GANGAIAH (NEW NAME) S/o. YANAMALA CHINNA GANGAIAH.
AJC-202107

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిప్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్రదించండి 7382114647
AJA- 198086

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. Ph:9160900024 / 9640400073
AJH-15243

CHANGE OF NAME
★ I, SHAIK ZAKIYA BEGAM (old name) R/o: 4/29-11, Usman Nagar, Rajampet, Annamayya District. A.P. I changed my name as SHAIK ZAKIA BEGUM (New Name)
AJH-002667

కావలెను
ఇంటియందు పనులు చేయుటకు 10వ తరగతి చదివిన వయస్సు సం॥ 25లోపు ఉన్న భార్య భర్త కావలెను. కారు డ్రైవింగ్ అనుభవం ఉండవలెను. వసతితో పాటు S-19000, R-2000, M-2000, SIP (PF) 2000 ఇష్టమున్న వారు **AVS Chandra Reddy, MSC, MED, AMFI, MFD,** కడప - 98660 99827కి కాల్ చేయండి
Aje-000

WANTED
» సూపర్ వైజర్ కావలెను. కడప మునిసిపాలిటీ (Clap Programmee) నందు చెత్త సేకరణ ఆటోలను పర్యవేక్షించుటకు అనుభవం కల్గినవారు కావలెను. ✆ 83415 89182, 94928 93977
AJB -194241

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఇసుక లారీ బోల్తాతో అక్రమ రవాణా గుట్టు రట్టు

ప్రధాన సూత్రధారుడితో పాటు డ్రైవర్, క్లీనర్ అరెస్టు

పాలసముద్రం, సెప్టెంబరు 24: ఓ ఇసుక లారీ బోల్తా పడింది. పోలీసులు విచారించగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు తేలింది. దీంతో ప్రధాన సూత్రధారుడితోపాటు లారీ డ్రైవర్, క్లీనర్‌ని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గంగధరనెల్లూరు మండలం తూగుండ్రం నుంచి తమిళనాడుకు 16 చక్రాల లారీలో ఇసుకను లోడ్ చేసుకుని పాలసముద్రం మీదుగా చెన్నైకి తీసుకెళుతున్నారు. మంగళవారం వేకువజామున నాలుగు గంటలకు పాలసముద్రం మండలంలోని కన్యకాపురం వద్దకొచ్చేసరికి ఆ లారీ కాస్తా అదుపు తప్పి బోల్తాపడింది. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ భారతి, కార్వేటినగరం సీఐ హనుమంతప్ప వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. విచారించగా అసలు విషయం బయటపడింది. నెల్లూరు జిల్లా కందుకూరుకు చెందిన శ్రీనివాసులురెడ్డికి చెందిన ఈ లారీ ద్వారా ఇసుకను చెన్నైలోని మునస్వామికి గంగాధర నెల్లూరు మండలం కొత్త వెంకటాపురానికి చెందిన సుధాకర్ నాయుడు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. దీంతో ప్రధాన సూత్రధారుడైన సుధాకర్ నాయుడిని, లారీ డ్రైవర్ పవన్ (27), క్లీనర్ విజయ్ (21)లను అరెస్టు చేశారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ, ఎస్‌ఐ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని, ఇసుక అక్రమ రవాణా చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.


కన్యకాపురం వద్ద బోల్తాపడ్డ ఇసుక లారీ

నగరిలో ఇసుక ట్రాక్టర్లను పట్టించిన యువత

నగరి, సెప్టెంబరు 24: నగరి మున్సిపాలిటీ పరిధిలోని సత్రవాడ సమీపంలో ఉన్న తెరణి వద్ద కుశస్థలీ నదిలో రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. స్థానికంగా ఇసుకరీచ్‌లు లేకపోవడంతో ట్రాక్టర్ యజమానులు రాత్రి వేళల్లో ఇసుకను తరలిస్తున్నారు. గతంలో సైతం పలుసార్లు తెరణికి చెందిన యువత ట్రాక్టర్ల ఫోటోలు, వీడియోలను అధికారులకు వాట్సాప్ ద్వారా పంపి వాటిని పట్టించారు. నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ కూడా ఇసుక అక్రమ రవాణాను, గంజాయి అమ్మకాలను అరికట్టాలని పోలీసులకు పదేపదే ఆదేశాలు జారీ చేస్తున్నారు. స్థానికులు ఎవరైనా ఇసుక రవాణా ఫొటోలను ఆయన సెల్‌ఫోన్‌కు వాట్సాప్‌లో పంపితే వాటిని వెంటనే పోలీసులకు పంపి ట్రాక్టర్లను పట్టుకున్న సందర్భాలున్నాయి. అయినా సరే ట్రాక్టర్ల యజమానులు గుట్టుచప్పుడు కాకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తూనే ఉన్నారు. ఇలాగే మంగళవారం ఉదయం ఐదు గంటలకు కూడా ఇసుకను ట్రాక్టర్లలో అక్రమంగా తరలిస్తుండగా స్థానిక యువత ఆ ఫొటోలను తీసి పోలీసులకు పంపింది. దీంతో రంగప్రవేశం చేసిన పోలీసులు మూడు ట్రాక్టర్లను పట్టుకుని, నగరి తహసీల్దార్‌కు అప్పగించారు.


ఇసుక ట్రాక్టర్లను పోలీసులకు పట్టిస్తున్న యువత

మరిన్ని జాబ్ మేళాలు: కలెక్టర్

చిత్తూరు (సెంట్రల్), సెప్టెంబరు 24: భవిష్యత్తులో మరిన్ని జాబ్‌మేళాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా సీడాప్-డీఆర్‌డీఏ మంగళవారం కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన జాబ్‌మేళాకు ముఖ్య అతిథిగా హాజరై, యువతకు పలు సూచనలిచ్చారు. 190 మంది అభ్యర్థులు హాజరవగా డైకిన్‌కు ఏడుగురు, ముత్తూట్‌కు 20, యంగ్ మైండ్స్‌కు 24, ఏజీఎస్‌కు ఎనిమిది, ఖజానాకు 15 మంది, క్రియాకు 14 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

రూ.8లక్షల బంగారు నగల స్వాధీనం


నిందితుడి వివరాలు తెలియజేస్తున్న పోలీసులు

చిత్తూరు, సెప్టెంబరు 24: చిత్తూరు నగరంలో దొంగతనానికి పాల్పడిన తమిళనాడుకు చెందిన అంతర్రాష్ట్ర దొంగను పోలీసులు పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి 8లక్షల విలువైన 130 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. వివరాలను మంగళవారం ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ ఆవరణలో సీఐలు జయరామయ్య, నెట్టికంఠయ్యతో కలిసి డీఎస్పీ సాయినాథ్‌కు తెలిపారు. కొంతకాలంగా చిత్తూరు ఒకటి, రెండో పోలీసే స్టేషన్ల పరిధిలో తాళం వేసిన ఇళ్లల్లో బంగారు నగలు చోరీలకు గురయ్యాయని కేసులు నమోదయ్యాయి. ఎస్పీ మణికంఠ ఆదేశాలతో పోలీసులు బృందాలుగా ఏర్పడి మన రాష్ట్రంతోపాటు తమిళనాడులోనూ దర్యాప్తును ప్రారంభించారు. ఈనేపథ్యంలో తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా గుడియాత్తం తాలూకా వాలత్తూరుకు చెందిన మహ్మద్ బిలాల్(32)ను కాట్పాడి వద్ద అరెస్టు చేశారు. తాళం వేసిన ఇళ్లనే టార్గెట్‌గా చేసుకుని దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. అతడి వద్ద నుంచి 8లక్షల విలువైన 130 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దొంగను పట్టుకోవడంలో కృషిచేసిన ఎస్‌ఐలు, సిబ్బందిని ఎస్పీ అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు.

మద్యం మత్తులో లారీ డ్రైవర్ బీభత్సం


తాగిన మత్తులో డివైడర్ పైకి లారీని ఎక్కించిన దృశ్యం

కల్లూరు, సెప్టెంబర్ 24: పులిచెర్ల మండలం కల్లూరు నాలుగురోడ్ల కూడలి సమీపంలో మంగళవారం రాత్రి మద్యం తాగిన మత్తులో ఓ లారీ డ్రైవర్ బీభత్సం సృష్టించాడు. చిత్తూరు నుంచి కడప వైపు సిమెంటు బల్లలతో బయలుదేరిన లారీ కల్లూరులోని విరూపాక్షమ్మ ఆలయం సమీపంలో రహదారిపై మితిమీరిన వేగంతో వచ్చింది. ఆ క్రమంలో పలు వాహన దారులు తప్పించుకున్నారు. అదేక్రమంలో నాలుగురోడ్ల కూడలిలో డివైడర్‌పైకి ఎక్కేసింది. లారీ డివైడర్ పైకి వెళ్లడాన్ని గమనించిన జనం భయాందోళనతో పరుగులు తీశారు. లారీ రోడ్డువైపు వాలిపోయినా అలానే నడిపేందుకు డ్రైవర్ ప్రయత్నిస్తుండగా స్థానికులు అప్రమత్తమై అడ్డుకున్నారు. పోలీసులు లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్ రెహ్మాన్(45) కడప ఆజాద్ నగర్‌కు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.

ప్రేమపేరుతో బాలికను తీసుకెళ్లినందుకు దేహశుద్ధి


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విజయభాస్కర్‌రెడ్డి

పుంగనూరు, సెప్టెంబరు 24: వివాహమై ఇద్దరు పిల్లలున్న ఓ వ్యక్తి ప్రేమపేరుతో బాలికను తీసుకెళ్లిన వ్యక్తిని బాలిక కుటుంబీకులు చితకబాదారు. పోలీసుల కథనం మేరకు. పుంగనూరు మండలం బోడేవారిపల్లె పంచాయతీ అక్కింవారిపల్లెకు చెందిన కృష్ణప్ప కుమారుడు విజయభాస్కర్‌రెడ్డి (39) కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి వివాహమై ఇద్దరు పిల్లలున్నారు. భార్య ఐదేళ్ల క్రితం విడిపోయింది. కొంతకాలంగా మండలంలోని ఓ బాలికను ప్రేమపేరుతో నమ్మించాడు. కొద్దిరోజుల క్రితం బాలికను తీసుకెళ్లాడు. బాలిక కుటుంబీకులు గుర్తించి అతడిని మందలించి బాలికను ఇంటికి తీసుకెళ్లారు. అయితే బాలిక ఫొటోలు ఇవ్వాలని కోరగా అతడు అంగీకరించకపోవడంతో చితకబాదారు. అతడు పుంగనూరు ప్రభుత్వ వైద్యశాలలో చేరాడు. తనపై దాడి చేసి గాయపరిచారని అతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అలాగే బాలిక కుటుంబసభ్యులు సైతం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

టెంపోను ఢీకొన్న ప్రైవేటు బస్సు

టెంపో నుజ్జునుజ్జు ● ఇద్దరు డ్రైవర్లకు గాయాలు


ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు - గాయపడిన టెంపో డ్రైవర్ కృష్ణమూర్తి

పుంగనూరు, సెప్టెంబరు 24: పుంగనూరు -మదనపల్లె మార్గంలోని సుగాలిమిట్ట వద్ద మంగళవారం రాత్రి ఓ ప్రైవేటు బస్సు టెంపోను ఢీకొంది. టెంపో నుజ్జునుజ్జుకాగా బస్సు ముందుభాగం దెబ్బతింది. పోలీసుల కథనం మేరకు.. బంగారుపాళ్యం నుంచి పలమనేరు, పుంగనూరు, మదనపల్లె మీదుగా ఓ ప్రైవేటు బస్సు హైదరాబాద్‌కు వెళుతోంది. సుగాలిమిట్ట మేఘన డాబా మలుపువద్ద ఆటో ఓవర్ టేక్ చేయబోయి మదనపల్లె వైపు నుంచి వస్తున్న లగేజీ టెంపోను ఢీకొంది. టెంపో బోల్తాపడి చెల్లా చెదురైంది. పుంగనూరు మంగళం కాలనీకి చెందిన టెంపో డ్రైవర్ కృష్ణమూర్తి (34) తీవ్రంగా గాయ పడ్డాడు. బస్సు డ్రైవర్ కృష్ణయ్యకు రక్తగాయాలయ్యాయి. 108లో క్షతగాత్రులను మదనపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.బస్సులో ప్రయాణిస్తున్న కొందరికి స్వల్పగాయాలయ్యాయి. పుంగనూరు ఎస్‌ఐ లోకేశ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపు కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో పీజీఆర్ఎస్

చిత్తూరు, సెప్టెంబరు 24: కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే ఈ కార్యక్రమానికి నియోజకవర్గ, మండలస్థాయి అధికారులు పాల్గొనాలని తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'ఇది మంచి ప్రభుత్వం' పోర్టల్‌లో ప్రజాస్పందన అప్‌లోడ్ చేయండి

చిత్తూరు కలెక్టరేట్, సెప్టెంబరు 24: స్వర్ణాంధ్ర-2047 విజన్ కరపత్రాలు, స్టిక్కర్ల పంపిణీ పూర్తిచేసి సచివాలయాలవారీగా 'ఇది మంచి ప్రభుత్వం' పోర్టల్‌లో ప్రజా స్పందనను అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డీఎల్డీవోతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరపత్రాలపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయించి ఆ ఇంటి యజమాని స్పందనలను సచివాలయాలవారీగా డిజిటల్ అసిస్టెంట్లు 'ఇది మంచి ప్రభుత్వం' పోర్టల్‌లో డ్యాష్‌బోర్డుకు అప్‌లోడ్ చేయించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఈనెల 27వ తేదీలోగా వర్క్‌షాప్ నిర్వహించాలని చెప్పారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో స్వర్ణాంధ్ర-2047 అంశంపై ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతి మండలానికీ ముగ్గురు విజేతలను ఎంపికచేసి బహుమతులను అందించాలన్నారు.

జిల్లాస్థాయి డాక్యుమెంట్ తయారీకి రంగం సిద్ధం

వికసిత్ భారత్‌లో భాగంగా స్వర్ణాంధ్ర-2047 భవిష్యత్తు కార్యాచరణ జిల్లాస్థాయి డాక్యుమెంట్ తయారీకి రంగం సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం జిల్లా, మండలస్థాయి అధికారులతో కమిటీలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జిల్లాస్థాయి కమిటీలో డ్వామా పీడీ, డీఆర్డీఏ పీడీ, జడ్పీ సీఈవో, డీపీవో, హార్టికల్చర్ డీడీ, సీపీవోలు సభ్యులుగా ఉంటారన్నారు. మండలస్థాయి కమిటీలో ఎంపీడీవో, తహసీల్దార్, ఎంఈవో, హౌసింగ్ ఏఈ, మెడికల్ ఆఫీసర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఉపాధి ఏపీవో, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ లేదా ఈవోపీఆర్డీ, మండల వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్థకశాఖ అధికారులు ఉంటారని వివరించారు. మండలస్థాయి విజన్ ప్లాన్ ఈనెల 30వ తేదీలోగా, జిల్లాస్థాయి ప్లాన్ అక్టోబరు 15వ తేదీలోగా తయారుచేస్తామన్నారు.

దేవదాయశాఖలో ఈవోల బదిలీ

చిత్తూరు కల్చరల్, సెప్టెంబరు 24: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని దేవదాయశాఖలో పలువురు ఈవోలు సోమవారం బదిలీ అయ్యారు. గిరింపేట దుర్గాంబ ఆలయ గ్రేడ్-2 ఈవో ఇ.మునిశేఖర్‌ను తిరుపతి డివిజన్ సమూహ ఆలయాలకు, అక్కడ పనిచేస్తున్న కె.మమతను దుర్గాంబ ఆలయ ఈవోగా బదిలీ చేశారు. అలాగే కుప్పం డివిజన్ ఈవో వై.చలపతిని వైఎస్ఆర్ జిల్లా పెండ్లిమర్రికొండ గంగమ్మ ఆలయానికి, బంగారుపాళ్యం మండలం మొగిలీశ్వరాలయ ఈవో ఎ.మునిరాజును అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె సమూహ ఆలయాలకు, తిరుపతి డివిజన్ సమూహ ఆలయాల ఈవో పి.లతను సురుటుపల్లె పల్లికొండేశ్వరాలయానికి, తాడిపత్రి ఈవో వి.కృష్ణమూర్తిని తిరుపతి గాలిగోపుర మఠం ఈవోగా బదిలీ చేశారు. కర్నూలు గ్రేడ్-2 ఈవో హనుమంతరావును తవణంపల్లె అరగొండ అర్థగిరి వీరాంజనేయస్వామి ఈవోగా, తలకోన సిద్ధేశ్వరాలయ ఈవో ఎ.జయకుమార్‌ను తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి, తిరుపతి గ్రేడ్-1 ఈవో పి.రామకృష్ణారెడ్డిని తిరుపతి కాండ్ల గోవిందాచార్యుల ట్రస్టు ఈవోగా బదిలీ చేశారు. వీరంతా వెంటనే విధుల్లో చేరాలని కర్నూలు డిప్యూటీ కమిషనరు గురుప్రసాద్ ఆదేశాలిచ్చారు. ఇదిలా ఉండగా కుప్పానికి గ్రేడ్2 ఎం.మారుతీ ప్రసాద్, బంగారుపాళ్యం మొగిలీశ్వరాలయానికి పి.రమణను, తిరుపతి డివిజన్‌కి కె.రామచంద్రారెడ్డిలను బదిలీ చేశారు. వీరందరూ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టినట్లు జిల్లా దేవదాయశాఖ అధికారులు తెలిపారు.

వరసిద్ధుడి ఆలయంలో ప్రాయశ్చిత్త హోమం

ఐరాల(కాణిపాకం), సెప్టెంబరు 24:కాణిపాక ఆలయంలో రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మంగళవారం ప్రాయశ్చిత్త హోమాన్ని నిర్వహించారు.ప్రధాన ఆలయంలో గణపతిపూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాసన, నవగ్రహ ఆరాధన, వాసుశాంతి,లక్ష్మీగణపతి హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం కలశాలలోని పవిత్ర జలంతో ప్రధాన ఆలయంలో సంప్రోక్షణ చేశారు.ఎమ్మెల్యే మురళీమోహన్, ఈవో గురుప్రసాద్,ఈఈ వెంకటనారాయణ, ఏఈవోలు విద్యాసాగర రెడ్డి, ఎస్వీ కృష్ణారెడ్డి,ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూదనరావు,మాజీ జడ్పీటీసీ లత,హేమాద్రినాయుడు, సూపరింటెండెంట్లు వాసు, కోదండపాణి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు విఘ్నేష్, రవి తదితరులు పాల్గొన్నారు.


ప్రాయశ్చిత పూజలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళిమోహన్, ఈవో గురుప్రసాద్


కుప్పం గంగమాంబ ఆలయంలో ప్రాయశ్చిత్త హోమం



కుప్పం, సెప్టెంబరు 24: తిరుమల లడ్డూను వైసీపీ ప్రభుత్వం కల్తీ నెయ్యి వాడి అపవిత్రం చేసినందుకు ప్రతిచర్యగా కుప్పంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నరేశ్ ఆధ్వర్యంలో ప్రాయశ్చిత్త హోమం నిర్వహించారు.కుప్పంలోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయంలో ఆ పార్టీ శ్రేణులు అనర్థత ఘృత మిశ్రమ మోదన నివేదన హోమం జరిపాయి. పూజారులు, అర్చకులతో శాస్త్రోక్తంగా ఈ హోమ నిర్వహణ సాగింది.ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఆలయాల పవిత్రతను దెబ్బతీసే చర్యలు అనేకం చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

చిత్తూరు అభివృద్ధికి ప్రత్యేక ఖాతా

- దాతల నుంచి విరాళాల సేకరణ
- ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ముందడుగు
- రూ.5,01,116 తొలి విరాళమిచ్చిన టీడీపీ నేత చంద్రప్రకాష్



కలెక్టర్‌కు చెక్ అందిస్తున్న టీడీపీ నేత చంద్రప్రకాష్. పక్కన ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు

చిత్తూరు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు నగర అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఓ ముందడుగు వేశారు. దాతల నుంచి విరాళాలను సేకరించేందుకు కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఖాతాను తెరిచారు. ఇప్పటికే ఉండి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అక్కడి ఎమ్మెల్యే రఘురామరాజు ప్రత్యేక ఖాతాను తెరచి ప్రముఖుల నుంచి, పట్టణవాసుల నుంచి విరాళాలు సేకరిస్తున్నారు. ఇప్పుడు చిత్తూరు నగర అభివృద్ధి కోసం కూడా అదే తరహాలో ఖాతాను తెరచి విరాళాలు సేకరణ ప్రారంభించారు. మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి భర్త, టీడీపీ సీనియర్ నేత చంద్రప్రకాష్ ఈ కార్యక్రమాన్ని మెచ్చుకుని తొలి విరాళంగా రూ.5,01,116 చెక్కును కలెక్టర్‌కు అందించారు.

బయట స్థిరపడినవారు ముందుకు రండి

బయటి దేశాల్లో, రాష్ట్రాల్లో స్థిరపడిన చిత్తూరువాసులతోపాటు స్థానికులు కూడా నగర అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే గురజాల కోరారు. ఈ నిధులతో నగరంలోని ప్రభుత్వ పురాతన భవనాలైన పాఠశాలలు, కళాశాలలు, ఇతర నిర్మాణాలు, చెరువులు, కాలువలు వంటివాటిని మరమ్మతులు చేస్తామన్నారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల తదితర టీడీపీ నాయకులు మంగళవారం నగరంలోని పురాతన భవనాలు, చెరువుల్ని పరిశీలించారు. ఈ మేరకు కట్టమంచి చెరువు అభివృద్ధి పనుల్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు పార్లమెంటు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సీఆర్ రాజన్, కోదండయాదవ్, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు ప్రభుత్వ ఖాజీ పదవీకాలం పొడిగింపు

పుంగనూరు, సెప్టెంబరు24:పుంగనూరు గ్రామీణ ప్రాంత ప్రభుత్వ ఖాజీగా ఉన్న హాజీ మౌలానా మౌల్వీ డి.మహ్మద్ ఎజాజ్ పదవీకాలాన్ని పదేళ్లు పొడగించారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ కార్యదర్శి కె.హర్షవర్ధన్ ఉత్తర్వులు జారీ చేశారు.

గంజాయి తోటపై పోలీసుల దాడి

కుప్పం, సెప్టెంబరు 24: కుప్పం మండలం పొన్నాంగూరు గ్రామంలో సాగు చేస్తున్న గంజాయి తోటపై పోలీసులు మంగళవారం దాడి చేశారు. కుప్పం అర్బన్ సీఐ జీటీ.నాయుడు ఆధ్వర్యంలో సివిల్, ఎస్బీ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. తన పొలంలో అక్రమంగా గంజాయి పండిస్తున్న ఏకనాథన్‌ను, గింజలను సరఫరా చేసిన కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారినుంచి 200 కిలోల గంజాయి ఆకులను, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

పంట నష్టం అందించండి

సోమల, సెప్టెంబరు 24: సోమల మండలంలో ఏనుగుల దాడులతో పంటలు కోల్పోయిన బాధితులను ఆదుకోవాలని మండల టీడీపీ నాయకులు మంగళవారం జిల్లా అటవీశాఖాధికారి చైతన్యకుమార్‌రెడ్డిని కలిసి వినతి చేశారు. ఏనుగులు సంచరిస్తున్న ప్రాంతాల్లో అటవీ శివారులో కందకాలు తీయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం మాజీ కార్యదర్శి కే.శ్రీనివాసులు నాయుడు, కొల్లా కోటీశ్వరరావు, రాజేశ్వరనాయుడు, శివయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురంలో అత్యధిక వర్షపాతం

66.4 మి.మీగా నమోదు

చిత్తూరు కలెక్టరేట్, సెప్టెంబరు 24: బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో గడిచిన 24 గంటల్లో జిల్లావ్యాప్తంగా అనేక చోట్ల వర్షాలు కురిశాయి. అత్యధికంగా శ్రీరంగరాజపురం మండలంలో 66.4 మి.మీ, అత్యల్పంగా బంగారుపాళ్యం మండలంలో 2.6 మి.మీ వర్షపాతం నమోదైంది. మండలాలవారీగా.. గంగాధరనెల్లూరులో 45, సదుంలో 40.2, పులిచెర్లలో 38, తవణంపల్లెలో 34.2, కార్వేటినగరంలో 32.4, వెదురుకుప్పంలో 30.4, విజయపురంలో 30.2, నగరిలో 28.2, పెనుమూరులో 24.8, పూతలపట్టులో 23.6, రొంపిచెర్లలో 21.2, పాలసముద్రంలో 18.4, చిత్తూరు అర్బన్‌లో 18, చిత్తూరు రూరల్‌లో 16.6, సోమలలో 15.4, యాదమరిలో 15, గుడిపాలలో 14.6, ఐరాలలో 8.2, చౌడేపల్లెలో 5.2 మి.మీ వర్షం కురిసింది.

భూ మాయగాడి అరెస్టు


జయచంద్రారెడ్డిని రిమాండుకు తరలిస్తున్న పోలీసులు

వెదురుకుప్పం, సెప్టెంబరు 24: నకిలీ పత్రాలు, ఫోర్జరీ సంతకాలతో భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమాయగాడిని అరెస్టు చేశారు. ఈ విషయాన్ని మంగళవారం సాయంత్రం వెదురుకుప్పం ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య ధ్రువీకరించారు. వెదురుకుప్పం మండలం జక్కిదొన గ్రామ రెవెన్యూ లెక్కదాఖలాల్లో సర్వే నెంబరు-513/16లో 0.66 విస్తీర్ణం భూమిని నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దీనిపై వెదురుకుప్పం పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో వెదురుకుప్పం మండలం గంటావారిపల్లెకు చెందిన నిందితుడైన పుల్లారెడ్డి కుమారుడు ఎస్.జయచంద్రారెడ్డి(28)ని అరెస్టు చేసి, రిమాండుకు తరలించామని మంగళవారం ఎస్‌ఐ తెలిపారు.

ఎస్సీ బాలికల వసతి గృహంలో జేసీ తనిఖీలు


వసతి గృహంలో రికార్డులు తనిఖీ చేస్తున్న జేసీ విద్యాధరి

బంగారుపాళ్యం, సెప్టెంబరు 24: మండలకేంద్రంలోని బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని జేసీ విద్యాధరి మంగళవారం తనిఖీ చేశారు. పిల్లల హాజరుపట్టికను, నిత్యావసరాల రిజిస్టర్‌ను, మరుగుదొడ్లను, భోజనశాల, వంటగదులను పరిశీలించారు. నెల క్రితం వసతిగృహంలోకి వర్షపునీరు ప్రవేశించడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని సోషల్ వెల్ఫేర్ డీడీ రాజ్యలక్ష్మి.. జేసీ దృష్టికి తెచ్చారు. నూతన భవనాలు ఏర్పాటు చేయాలని విన్నవించారు. తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, డీటీ కళ్యాణి, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, Lepakshi Shareefa (Old Name) W/o Lepakshi Basha R/o 7-94, Mangamma Colony, Kalikiri, Annamaiah Dt. A.P., India Have Changed My Name To Lepakshi Sareefa Bee (New Name).
AJT - 4323

HOUSE FOR SALE
గవర్నమెంట్ ఆమోదం పొందిన లేఅవుట్ నందు ఇండిపెండెంట్ హౌస్ సిద్ధముగా ఉన్నది 30 లక్షలు మాత్రమే బంగారుపేట, వెంకటగిరి. సంప్ర.: 9848043689.
AJT - 4322

WANTED
Wanted Waiters, Experienced, Salary. 12,000, Working hours 10hr. Free Food n Accommodation. Phone : .70935 43337
AJT - 4321

EDUCATION
డిగ్రీ / PG / Complete in one year, B.COM, BCA, BBA, B.Sc, DIPLOMA, B.Tech, MBA. AARYA ACADEMY, TPT. 93936 22612
AJT - 4314

వెంటనే కావలెను
తిరుపతి శ్రీ లక్ష్మీ సాయి సప్తయర్స్ నందు పనిచేయుటకు టాటా ఏసీ ఆటోకు డ్రైవర్ కం వర్క్ మరియు రిసెప్షనిస్ట్ లేడీస్ కావలెను జీతం 10000 నుండి 15000 వరకు సంప్ర. 93936 27566
AJT - 187499

WANTED
తిరుపతి వృద్ధాశ్రమంలో పెద్దవారిని చూసుకొనుటకు ఏ ఇబ్బందీ లేని ఆయాలు కావలెను (లేడీస్ మాత్రమే). సెల్ : 73861 76333
AJT - 4317

ONE SITTING
Discontinued or ఫెయిలైన విద్యార్థులకు సులభంగా పాస్ అయ్యే అవకాశం.10th / Inter / Degree / PG / Diploma/ B.Tech / LLB / Certificate Courses, UGC Regd. Universities, Sri Sai Education, Kadapa, Cell : 98855 11226
Ajc-196211

PLOTS FOR SALE
నాయుడుపేట బస్టాండ్ నుండి 4 కి.మీ. దూరంలో 6 లైన్స్ హైవేకి 2వ బిట్ అయిన తుడా అప్రూవల్ 43 ఎకరాల మెగా వెంచర్‌లో 1Sq.Feet 420 రూ. మాత్రమే. సెల్ : 99660 66111.
AJT - 4310

రామేశ్వరం, కేరళ యాత్ర
గురువాయూర్, పళని, ఊటీ, కొడైకెనాల్, మూనార్, బాహుబలి వాటర్ ఫాల్స్, పోల్లాచ్చి తేది:03-10-24 7 రో. టిక్ 10,500/- ఏ.సి. బస్సు, రూం+భోజనం. కె.వాసు, నెల్లూరు. సెల్ నెం: 94913 40504
AJR-193917

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 198086

WANTED
★ త్రివేణీ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. Ph:9160900024 / 9640400073
AJH-15243

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

నాడు-నేడుతో ఒరిగిందిలేదు

●ఆర్భాటం తప్ప పాఠశాలల అభివృద్ధి నామమాత్రమే ● అస్మదీయులకే పనులు ● అరకొర బిల్లులతో ఆగిన వైనం● వసతులు సరిగాలేక విద్యార్థుల పాట్లు



వాల్మీకిపురంలో అసంపూర్తి గదుల్లోనే నేలపై కూర్చొని పాఠాలు వింటున్న విద్యార్థులు

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 24: వైసీపీ ఐదేళ్ల పాలనలో నాడు-నేడు పథకం పేరుతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఒరిగిందేమిలేదని సర్వత్రా విమర్శలున్నాయి. ఇక అభివృద్ధి పనుల పేరుతో అస్మదీయులను ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం కల్పించింది. కాంట్రాక్టర్లకు బదులు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(వైసీపీ నాయకులే) ఆధ్వర్యంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో నిధులు ఖర్చు చేసింది. ఇందులో భాగంగా మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లోని 15 మండలాల్లో నాడు- నేడు పథకంలో రెండు దశల్లో జరిగిన పనులపై 'ఆంధ్రజ్యోతి విజిట్' చేయగా పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి. అర్ధాంతరంగా ఆగిపోయిన పనులు, ఈ పనుల కోసం గడ్డకట్టిపోయిన సిమెంటు, మూలన పడిన భవన నిర్మాణ వస్తువులు వెరసి నాడు-నేడు పనులతో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం బదులు, అసౌకర్యాలే పట్టిపీడిస్తున్నాయి.

● మదనపల్లె మండలం సీటీఎం గ్రామం రైల్వేగేటు సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో మొదటి దశలో నాడు-నేడు పనుల్లో రెండు తరగతి గదులు నిర్మించారు. కాగా ఇక్కడ వున్న 78 మంది విద్యార్థులకు గాను ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి ముగ్గురిని మాత్రమే ఉంచి, ఇద్దరిని బదిలీ చేశారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ముగ్గురు ఉపాధ్యాయులే బోధనలు చేస్తున్నారు. దీంతో ఇద్దరు ఉపాధ్యాయులు రెండేసి తరగతులను ఒకే వరండాలో విద్యార్థులను కూర్చోపెట్టి ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఈ క్రమంలో కొత్తగా నిర్మించిన అదనపు తరగతి గదులకు తాళాలు వేయడంతో వృథాగా కనిపిస్తున్నాయి.

● మదనపల్లె మండలం కొత్తవారిపల్లె జడ్పీ హైస్కూల్లో రెండో దశలో రూ.42లక్షలతో నాడు-నేడు పనులు ప్రారంభించారు. రెండు మరుగుదొడ్లు పూర్తి చేసినా, విద్యార్థులు తాగేందుకు పరిశుభ్ర నీటికి ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేయలేదు. నాలుగు నెలలుగా విద్యార్థులే ఇంటి నుంచి వాటర్ బాటిళ్లు తెచ్చుకుని మధ్యాహ్నాబోజనం చేస్తున్నారు. ఇక్కడ పూర్తి చేసిన భవనాలకు, స్కూల్ నేమ్‌బోర్డుకు పెయింటింగ్‌లు నిలిపివేశారు.

●మదనపల్లె పట్టణంలోని జడ్పీహైస్కూల్లో అదనపు తరగతి గదుల నిర్మాణాలు నిధుల కొరతతో అసంపూర్తిగా నిలిచిపోయాయి.

●బి.కొత్తకోట మండలం గోళ్లపల్లె జడ్పీహైస్కూల్లో రూ.1.7కోట్లతో ప్రారంభించిన తొమ్మిది అదనపు తరగతి గదుల నిర్మాణాలు జీ ప్లస్ 2 స్థాయిలోనే అసంపూర్తిగా మిగిలిపోయాయి.

●ములకలచెరువు చౌడసముద్రం జడ్పీహైస్కూల్లో చేపట్టిన నాడు నేడు పనులు అసంపూర్తిగా, నాసిరకంగా ఉన్నాయి. ఇక్కడ తరగతి గదులకు కిటికిలు లేకపోవడం, నాసిరకం నిర్మాణాలతో గోడ నెర్రలు విడవడం కనిపించింది.

● పెద్దమండ్యం మండలంలో 23 పాఠశాలల్లో నాడు-నేడు పనుల్లో ప్రహరీ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయాయి. పెద్దతిప్పసముద్రం మండలం లో సిమెంటు కొరతతో పనులు నిలిచిపోయాయి.

● నిమ్మనపల్లె, రామసముద్రం మండలాల్లో 70శాతం నాడు-నేడు పనులు పూర్తి కాగా, 30శాతం చివరి దశ పనులు నిలిచిపోయాయి. దీంతో ఈ నిర్మాణాలు దేనికి ఉపయోగపడే విధంగా లేవు.

● పీలేరు నియోజకవర్గం కలకడ మండలంలో నిధులు లేక నాడు-నేడు పనులు నీరసించి పోయాయి. బాటవారిపల్లె స్కూల్లో పై అంతస్థులో నిర్మిస్తున్న గదులు అర్ధాంతరంగా నిలిపివేశారు. ఎర్రయ్యగారిపల్లె జడ్పీహైస్కూల్ వద్ద పిల్లర్ల స్థాయిలోనే పనులు నిలిపివేయడంతో ఇనుప కమ్మీలు తుప్పుపట్టిపోతున్నాయి. మిగిలిన చోట్ల పునాదుల కోసం వేసిన పిల్లర్లు దిష్టిబొమ్మల్లా దర్శమిస్తున్నాయి.

● గుర్రంకొండ జడ్పీ తెలుగు హైస్కూల్లో నాడు-నేడు పనులు నిధులు లేక నిలిచిపోయాయి. కుళాయి పైప్‌లైన్లు వేయకపోవడంతో బోజనం తిన్న విద్యార్థులు ఆరుబయట చేతులు కడుక్కోవలసి వస్తోంది. మరుగుదొడ్లకు కుళాయిలు లేకపోవడంతో కొత్త మరుగుదొడ్లు నిర్మించినా ఉపయోగంలోకి రాలేదు. ఇక్కడ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటు మరమ్మతులకు గురైంది.

● వాల్మీకిపురం పట్టణంలోని పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాడు- నేడు పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. కిటికీలు, తలుపులు బిగించలేదు. దీంతో డెస్కులు వేయలేక ఈ అసంపూర్తి గదుల్లోనే విద్యార్థులను నేల మీద కూర్చోబెట్టి తరగతులు నిర్వహిస్తున్నారు.


తంబళ్లపల్లె గిరిజన పాఠశాలలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ బోర్డులు, స్విచ్‌లు


బి.కొత్తకోట మండలం గోళ్లపల్లె హైస్కూల్లో జీ ప్లస్ 2 స్థాయిలో నిలిచిపోయిన తొమ్మిది తరగతి గదులు


మదనపల్లె మండలం సీటీఎం ప్రాథమిక పాఠశాలలో వృథాగా మారిన నాడు-నేడు తరగతి గదులు


ములకలచెరువు మండలం చౌడసముద్రం హైస్కూల్లో నాసిరకం పనులతో నెర్రెలు చీలిన తరగతి గోడలు

అభివృద్ధిలో దూసుకెళ్తున్న కూటమి ప్రభుత్వం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

నిమ్మనపల్లి, సెప్టెంబరు 24: రాష్ట్రాభివృద్ధిలో కూటమి ప్రభుత్వం ముందుకు దూసుకెళ్తోందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. మండలంలోని రెడ్డివారిపల్లి పంచాయతి పిట్టావాండ్లపల్లిలో మంగళవారం జరిగిన మన ప్రభుత్వం..మంచి ప్రభుత్వం లో భాగంగా ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించారు. స్థానిక మాజీ ఎంపీటీసీ నాగరాజనాయుడు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పడి 100రోజులు పూర్తి కావడంతో ఇప్పటికే ఇచ్చిన హామీలలో నాలుగింటిని పూర్తి చేసిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. ప్రస్తుతం మండలంలో దెబ్బతిన్న గ్రామీణ రోడ్ల కోసం 3.5కోట్లు, సీసీ రోడ్ల కోసం 50లక్ష లు, కస్తూరిబా పాఠశాలకు 3.5లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం ప్రజదర్బార్ ప్రజల వద్ద నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. అనంతరం సమావేశానికి వచ్చిన ప్రజలకు మాజీ ఎంపీటీసీ నాగరాజ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధనంజేయులు, ఎంపీడీవో రమేష్, టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటరమణ నాయకులు ఆర్మే వెంకటేష్, రెడ్డెప్పరెడ్డి, సుధాకర్‌రావు, మల్లికార్జున, చంద్రశేఖర్, లక్ష్మన్న, చెంద్రాయుడు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి

కలకడలో:ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దిగువపాలెం, బాలయ్యగారిపల్లె పంచా యతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్ని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షోభంలోను రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధిని కొనసాగించడం సీఎం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. అనంతరం ప్రజల దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. అలాగే టీడీపీ నాయకుడు మెకానిక్ ఈశ్వర తండ్రి వెంకటయ్య అనారోగ్య విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన గ్రామాల్లో తాగునీరు, విద్యుత్, రెవెన్యూ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లారపు రవిప్రకాశ్ నాయుడు, అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాశ్, బీజేపీ నేత మధుసూదన్‌రెడ్డి, నాయకులు బరకం శ్రీనివాసులరెడ్డి, ప్రభాకర్‌నాయుడు, తిరుపతినాయుడు, కోటరమణ నాయుడు, కాంతారావు, బివిస్వామి, విశ్వనాథ్, చంద్రమోహన్, పీవీరమణనాయుడు, త్యాగరాజు, అధికారులు పాల్గొన్నారు.


బహిరంగ సభలో మాట్లాడుతున్న టీడీపీ నేత దాసరిపల్లి జయచంద్రారెడ్డి

పెద్దమండ్యంలో: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తంబళ్లపల్లి నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరి పల్లి జయచంద్రారెడ్డి, జనసేనపార్టీ నేత పోతుల సాయి నాథ్ పేర్కొన్నారు. పెద్దమండ్యంలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల వేంటేశ్వరస్వామీ వారి లడ్డూ ప్రసాదా నికి కల్తీ నెయ్యిని సరఫరా చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ముందుగా వెలుగు ఏపీఎంలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో కూటమి నేతలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తహసీల్దార్ సయ్యద్ ఆహ్మద్, ఎంపీడీవో శ్రీధర్‌రావు, తంబళ్లపల్లి సమన్వయకర్త సీడ్‌మల్లికార్జున, తులసీధర్‌నాయుడు, ప్రసాద్‌రెడ్డి, శంకరరెడ్డి, టీడీపీ నేతలు విశ్వనాథరెడ్డి, సిద్దవరం ప్రసా ద్, బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ రుక్మాంగధరెడ్డి, యుగంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎంపీడీవో సురేంద్రనాథ్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో ఎర్రసానిపల్లె, ఎద్దులవారిపల్లెలో సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులతో కలసి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం వంద రోజుల్లో చేసిన పనులు, అమలు చేసిన పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలు టైల్స్ మల్లి, దేవరాశి, సుధాకర్, నారాయణ, నరసింహులు పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో: మండలం వ్యాప్తంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి ఇంటింటా టీడీపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై కరపత్రాలు పంపిణీ చేశారు. వాల్మీకిపురం మండల టీడీపీ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, నాయకులు వీవీ నారాయణ, చంద్రమౌళి, కోసూరి రమేష్, వల్లిగట్ల రమణ, మురళి, రాజేంద్రాచారి పాల్గొన్నారు.

కురబలకోటలో: పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందివ్వడమే సీఎం చంద్రబాబు ధ్యేయమని తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మట్లివారిపల్లె గ్రామ సచివాలయంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అన్ని రంగాలు అభివృద్ధి వైపు పయనిస్తున్నాయన్నారు.

సర్వజన బోధనాస్పత్రి సూపరింటెండెంట్‌గా ఎంఎస్‌రాజు


సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంఎస్‌రాజు

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు24: మదనపల్లె సర్వజన బోధనాస్పత్రి సూపరింటెండెంట్‌గా ఎంఎస్‌రాజు పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆస్పత్రి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన సూపరింటెండెంట్ మాట్లాడుతూ ప్రజ లకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆస్పత్రి అభివృద్ధికి తనవంతు పాటుపడుతానన్నారు. మెరుగైన వైద్యసేవలను అందించడానికి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఆస్పత్రికి కావాల్సిన పరికరాలను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్వజన బోధనాస్పత్రి డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉర్దూ అభ్యర్థులకు టెట్ మెటీరియల్ పంపిణీ

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు24: స్థానిక ఉర్దూ పాఠశాలలో ఉర్దూ మీడియంలో టెట్‌కు శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు మంగళవారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఉచితంగా మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ క్రమంలో 150 మందికి పుస్తకాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువులకు సాయం చేయడంలో ఎందో ఆనందం ఉందన్నారు. టెట్ పేద అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎస్ఏ మస్తాన్, షంషీర్, నాగూర్‌వలి, మార్వూరి నాగార్జునబాబు(గాంధీ), నవీన్ జనసేన నేత శ్రీరామ రామాంజనేయులు, హెచ్ఎం షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 24: అఖిలభారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య 24వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభావంతులకు అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని జాతీయ కార్యదర్శి డాక్టర్ గణగళ్ల విజయకుమార్ తెలిపారు. విద్య, వైద్యం, సమాజసేవ, విధినిర్వహణ, సాహిత్యం, నృత్యం, ఆధ్యాత్మికం, చిత్రలేఖనం, జనరల్‌నాలెడ్జ్, క్రీడ, ఉపాధికల్పన తదిరత అంశాలపై ప్రతిభ చూపిన రంగాలవారు ఆంధ్రరత్న, తెలంగాణా రత్న, బాలరత్న, స్టేట్ బెస్ట్ సిటిజన్, రాష్ట్ర స్థాయిలో అవార్డులు అందిస్తునట్లు తెలిపారు. అత్యంత ప్రతిభ కలిగినవారికి నేషనల్ బెస్ట్ సిటిజన్, విద్యారంగంలో విశిష్ట సేవలకు డాక్టర్ సర్వేపల్లె రాధాకృష్ణన్ జాతీయ పురస్కారాలు అందిస్తామన్నారు. ఎంపికైన వారికి అక్టోబరు 21వ తేదీన విజయవాడ, హనుమాన్‌పేటలోని ప్రెస్‌క్లబ్‌లో ఉన్నతాధికారులు, రాజకీయ, సినీప్రముఖులతో అవార్డులను ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభ కలిగినవారు అక్టోబర్ 2వ తేదీలోగా ఈ నెంబర్‌కు 9391379903కు తగిన ఆధారాలతో పంపించాలని కోరారు.

అప్పులు తీర్చేసినా..ఆరోపించడం తగదు


మాట్లాడుతున్న సంఘమిత్ర శ్రీలక్ష్మి గ్రూపు సభ్యులు

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 24: స్వయం సహాయక గ్రూపులో రుణాలు అన్ని తీర్చేసిన కొందరు వ్యక్తిగత కక్షలతో ఆరోపించడం తగదని సంఘమిత్ర శ్రీలక్ష్మి పేర్కొన్నారు. మదనపల్లె మండలం చిప్పిలి గ్రామం సంఘమిత్ర శ్రీలక్ష్మిపై, అదే గ్రామానికి చెందిన స్నేహ ఎస్‌హెచ్‌జీ ప్రథమ లీడర్ శోభావతి సబ్‌కలెక్టరేట్‌లో, డీఎస్పీ కార్యాయలంలో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం సంఘమిత్ర శ్రీలక్ష్మి, గ్రూపు సభ్యులు మదనపల్లె తాలూకా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇరు వర్గాలను విచారించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం సంఘమిత్ర శ్రీలక్ష్మి మాట్లాడుతూ తాను ఒకే గ్రూపులో సభ్యురాలిగా ఉన్నానని, తాను తీసుకున్న రుణాలు అన్నింటిని తీర్చేసానన్నారు. 13 రోజులుగా నిరాధార ఆరోపణలు చేస్తూ మానసిక క్షోభకు గురిచేస్తున్నారన్నారు. దీనిపై తాలూకా పోలీసులు ఇరు వర్గాలను విచారించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 24: పరిసరాల పరిశుభ్రత మన అందరీ బాధ్యత అని వన్‌డిపో మేనేజరు వెంకటరమణారెడ్డి, టూటౌన్‌రైటర్ రామమూర్తిలు పేర్కొన్నారు. మంగళవారం ఆర్టీసీ గ్యారేజ్‌లో గేట్ మీటింగ్‌లో వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛతే సేవ పక్షోత్సవాల్లో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై వివిధ కార్యక్రమాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సమావేశంలో అసిస్టెంట్ మేనేజరు రేవతి, ఎంఎఫ్ రవి, అన్ని విభాగాల సూపర్‌వైజర్లు, మదనపల్లె వన్ అండ్ టూ డిపోల ఉద్యోగులు పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్‌లో కర్నూల్ రేంజి డీఐజీ

బి.కొత్తకోట, సెప్టెంబరు 24: కర్నూలు రేంజి డీఐజీ కోయ ప్రవీణ్, అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, మదనపల్లె డీఎస్పీ కొండయ్య నాయుడులు మంగళవారం బి.కొత్తకోట మండలంలోని పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌లో పర్యటించారు. పీటీయం ,ములకలచెరువు మండలాలలోని ఇసుకరీచ్‌ల పరిశీలించారు. అపంతరం బెంగళూరు రోడ్డులోని రానామిట్ట వద్దనున్న చెక్‌పోస్టును పరిశీలించారు. ఈ మార్గంలో బెంగళూరు సిటీ తో పాటు, సరిహద్దు కర్ణాటక గ్రామాల నుంచి రాకపోకలు, అక్రమ రవాణాల విషయమై ఆరా తీశారు. బి.కొత్తకోట సీఐ రాజారెడ్డి పాల్గొన్నారు

డ్రైవర్లకు సంక్షేమ చట్టం తీసుకురావాలి

బి.కొత్తకోట, సెప్టెంబరు 24: అసంఘటిత రంగంలోని చిన్నతరహా వాహనాల డ్రైవర్లుగా ఉపాధి పొందుతున్న లక్షలాదిమంది కార్మికులకు సంక్షేమచట్టం తీసుకురావాలని ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు మనోహర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బి.కొత్తకోట పట్టణంలో లైట్ మోటార్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్యసమావేశం ఆ యూనియన్ అధ్యక్షుడు కంచి బలరాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగులు డ్రైవర్లుగా ఉపాధి పొందుతున్నారని తక్షణం ప్రభుత్వం సంక్షేమ చట్టం అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు


మధుసూదన్ రెడ్డి

రామసముద్రం, సెప్టెంబరు 24: రామసముద్రం మండలం కేసీపల్లె పంచాయతీ మిట్టయంబాడి గ్రామానికి చెందిన చింతల మాధవరెడ్డి కుమారుడు మధుసూదన్‌రెడ్డి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. గత శనివారం పుంగనూరు వెళ్లి వస్తానని వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాలేదన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువులు, స్నేహితులను విచారించినా ఆచూకీ దొరకలేదన్నారు. దీనిపై కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గంజాయి కేసులో ఇద్దరు అరెస్టు

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు24: గంజాయి కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు టూటౌన్ సీఐ రామచంద్ర తెలిపారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, మదనపల్లె డీఎస్పీ కొండయ్య నాయుడు ఆదేశాల మేరకు బీకేపల్లె లక్ష్మీనగర్ సమీపంలో అదే ప్రాంతానికి చెందిన ఆవుల లక్ష్మయ్య(38), చీకలగుట్టకు చెందిన దనియాల రమేష్(48)ఇద్దరు గంజాయి వాడుతున్నారన్న సమాచారం మేరకు ఇద్దరిని అదుపులోకి తీసుకుని రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ క్రమంలో వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 24: మండలంలోని వడ్డిపల్లె సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ సీఐ చాంద్‌బాషా తెలిపారు. మంగళవారం సమాచారం రావడంతో వెళ్లి ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.20,400 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఆటో బోల్తా - ముగ్గురికి తీవ్ర గాయాలు

ములకలచెరువు, సెప్టెంబరు 24: ములకలచెరువు సమీపంలోని ముంబాయి - చెన్నై జాతీయ రహదారిలో ఓ ఆటో బోల్తా పడి ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పెద్దపాళ్యం పంచాయతీ రామానాయునికోట నుంచి ములకలచెరువుకు వస్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పెద్దపాళ్యంకు చెందిన నందిని(30), నరసింహులు(45), రాగిమానిపల్లెకు చెందిన సీతారామిరెడ్డి(70)లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకండి

గుర్రంకొండ, సెప్టెంబరు 24:మైనర్లకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని ఎస్ఐ మధురామచంద్రుడు పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మైనర్లు ద్విచక్ర వాహనాలను అతివేగంగా నడిపి ప్రమదాల భారీన పడుతున్నట్లు తెలిపారు. పట్టణంలో మైనర్లు అధికంగా ద్విచక్ర వాహనాలను నడుపుతన్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆలస్యంగా నడిచిన తిరుపతి - గుంతకల్లు ప్యాసింజర్ రైలు

ములకలచెరువు, సెప్టెంబరు 24: తిరుపతి నుంచి ములకలచెరువు మీదుగా గుంతకల్లుకు ప్రతి రోజు నడిచే రాత్రి ప్యాసింజర్ రైలు(ప్రత్యేక చార్జీల రైలు) మంగళవారం ఆలస్యంగా నడిచింది. రెండున్నర గంటలపైగా ఆలస్యంగా నడవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ రైలు ములకలచెరువుకు తెల్లవారుజామున 1.49 గంటలకు రావాల్సి ఉండగా తెల్లవారుజామున 4.20 గంటలకు వచ్చింది. అలాగే పీలేరు, మదనపల్లె రైల్వేస్టేషన్లకు కూడా ఆలస్యంగా వచ్చింది. దీంతో ప్రయాణికులు రైలు కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చింది.

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

ములకలచెరువు, సెప్టెంబరు 24: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ నేత దాసరిపల్లి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దేవళచెరువు జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్‌లు, పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత మంత్రి గిరిధర్‌రెడ్డి, ఎంఈవో వెంకటరమణ, టీడీపీ జిల్లా కార్యదర్శి యర్రగుడి సురేష్, మాజీ వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బసివి శ్రీనివాసులు, నాయకులు ప్రసాద్‌రెడ్డి, కేశవరెడ్డి, రాందాసు, పాస్టర్ శ్రీనివాసులు, ఎర్రంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తంబళ్లపల్లె ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం తంబళ్లపల్లె ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-17, 14 విభాగాలలో చదరంగం(చెస్) మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఇందులో అండర్-17 విభాగంలో విన్నర్‌గా ఎం.శరత్‌కుమార్ నాయక్ (గిరిజన బాలుర గురుకుల పాఠశాల), రన్నర్‌గా చెన్నకేశవ (మోడల్ స్కూల్), అండర్-14లో విన్నర్‌గా శివప్రసాద్ (మహాత్మాగాంధి జ్యోతిబా పూలే పాఠశాల), రన్నర్‌గా తులసీరాం (మోడల్ స్కూల్) గెలుపొందారు. వారు త్వరలో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు పీఈటీ తెలిపారు. కార్యక్రమంలో పీడీ, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సేవా దినోత్సవాలు

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 24: జాతీయ సేవా దినోత్సవాలను మదనపల్లె పట్టణంలోని పలు కళాశాలల్లో ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులు పట్టణంలోని కోమటివానిచెరువు కట్టపై మొలచిన పిచ్చిమొక్కలను తొలగించారు. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలు నాటారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు కళాశాల ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్ఎస్ అధికారి రెడ్డెప్ప ఆధ్వర్యంలో విద్యార్థినులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్రం, గ్రామజ్యోతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చైతన్య ఆనాథాశ్రమంలో పారిశుధ్య పనులు నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ మణికంఠ, ఆశ్రమ నిర్వాహకులు ఆనందన్ పాల్గొన్నారు.

కలకడలో:విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయభారతి పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో ఎన్‌ఎస్ఎస్ 55 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీ పరీక్షలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అధ్యాకులు రమణయ్య, పుష్పాకుమారి పాల్గొన్నారు.

కలికిరిలో: దేశాభివృద్ధిలో జాతీయ సేవా (ఎన్‌ఎస్ఎస్) వలంటీర్ల భాగస్వామ్యం ఉండాలని కలికిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ ఆకాంక్షించారు. జాతీయ సేవా దినోత్సవం సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సేవా వలంటీర్లకు దిశా నిర్దేశం చేశారు. ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇస్మాయిల్, కళాశాల అధ్యాపకులు, ఎన్‌ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ నదుల దినోత్సవం


వాల్మీకిపురంలో ప్రపంచ నదుల దినోత్సవ వేడుకలలో ఎన్‌సీసీ క్యాడెట్లు

వాల్మీకిపురం, సెప్టెంబరు 24: వాల్మీకిపురం పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో మంగళవారం చిత్తూరు 35వ ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో ప్రపంచ నదుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సావిత్రి మాట్లాడుతూ నదులను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం మనందరి బాధ్యత అన్నారు. ఈఅంశంపై నిర్వహించిన పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఎన్‌సీసీ కేర్ టేక్ ఆఫీసర్ రవీంద్రనాథ్‌రెడ్డి, క్యాడెట్స్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా..!

● నేడు నేషనల్ లెవెల్ మానిటరింగ్ కమిటీ పర్యటన
● నాలుగు మండలాల్లో క్షేత్రస్థాయి తనిఖీలు

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 24: రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాల అమలు తీరుతెన్నులను తెలుసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నేషనల్ లెవెల్ మానిటరింగ్ కమిటీని అన్నమయ్య జిల్లాకు పంపుతోంది. ఇందులో భాగంగా బుధవారం జిల్లాలోని నాలుగు మండలాల్లో ఏకసభ్య కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులను, అధికారులను విచారించనుంది. కేంద్రం అమలు చేస్తున్న ఎనిమిది ప్రధాన సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఈ బృందం పర్యటించనుంది. ఇందులో భాగంగా జిల్లాలోని మదనపల్లె నియోజకవర్గంలోని మదనపల్లె, నిమ్మనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ములకలచెరువు, రాజంపేట నియోజకవర్గంలోని నందలూరు మండలాల్లో సెంట్రల్ టీమ్ పర్యటించనుంది. సెంట్రల్ టీమ్‌లో ఎస్.సుధాకర్‌రెడ్డి నాయకత్వాన సభ్యులు పై నాలుగు మండలాల్లో పీఎం ఆవాస్ యోజన, పీఎం గ్రామీణ సడక్ యోజన, వాటర్ షెడ్ కాంపొనెంట్(పీఎం కృషి సంచయ్ యోజన), సంసద్, ఆదర్శ్ గ్రామ యోజన, సర్వే ఆఫ్ విలేజెస్ మ్యాపింగ్, ఉపాధి హామీ పథకం, దీనదయాల్ అంత్యోదయ యోజన, నేషనల్ సైన్స్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ పథకాల అమలు ఎలా ఉందో పరిశీలించనున్నారు.

పశు దాణా యూనిట్లు ఏర్పాటు చేయాలి

రామసముద్రం, సెప్టెంబరు 24: మదనపల్లె నియోజకవర్గ పరిధిలో దాణా తయారీ యూనిట్ ఏర్పాటు చేసి రాయితీపై రైతులకు దాణా సరఫరా చేయాలని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణను రైతులు కోరారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దకురప్పల్లె పంచాయతీలో సర్పంచ్ రెడ్డెప్పనాయుడు అధ్యక్షతన మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో డీడీ సత్యనారాయణ, ఏడీ రోహిణి, ఏవో మోహన్‌కుమార్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఏవోసురేష్, వెటర్నరి అసిస్టెంట్ నాగభూషణం, సెక్రటరీ భానుమూర్తి, మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్, రైతులు పాల్గొన్నారు.

కురబలకోటలో: వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఏవో. రాధ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నందిరెడిండగారిపల్లె, చింతమాకులపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యాన అధికారి శ్రీనాథ్‌రావు, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

కలకడలో:వేరుశనగ విత్తనశుద్ధిని పాటించడం వలన తెగుళ్లను నివారించవచ్చని కేవీకే శాస్త్రవేత్త సోమశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఎనుగొండపాలెం పంచాయతీ రైతుల పొలాలను క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. కార్యక్రమంలో ఏడీఏ వాణిశ్రీ, ఏవో లావణ్యలు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా రోడ్డు మరమ్మతు పనులు


రోడ్డు మరమ్మతు పనులు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యంరెడ్డి

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 24: ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మంగళవారం విశ్రాంతి సైనికుల జిల్లా సంఘం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, టౌటౌన్ ఎస్ఐ రహీంతుల్లా చొరవతో బీఎంఎస్ ఆటో యూని యన్‌నాయకులు, కార్మికులు కలిసి రోడ్డుమరమ్మతు పనులు చేపట్టారు. చాలా రోజులుగా కొద్దిపాటి వర్షాలకే రోడ్డుపై నీళ్ల నిలిచి పోయి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగేది. దీంతో వారు స్వచ్ఛందగా సిమెంటు ఇసుకతో కలిపి రోడ్డు మరమ్మతు పనులు నిర్వ హించారు. ఆటో కార్మికులు గంగులప్ప, సద్దార్‌బాబు పాల్గొన్నారు.

కోర్టులో గంగమ్మకు విశేషపూజలు

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 24: కోర్టు ఆవరణలో వెలసిన గంగమ్మకు ఆలయకమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా పూజలు నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారిని సుప్రభాత సేవతో మేలుకొల్పి విశేషపూజలు నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షుడు మార్పూరి చిన్నరెడ్డెప్ప, ఉపాధ్యక్షుడు పెరవలి వేణు గోపాల్‌నాయుడు, కార్యదర్శి మార్పూరి ప్రభాకర్‌నాయుడు, రాటకొండ రంగస్వామినాయుడు, కరుణాకర్‌నాయుడు, మార్పూరి విక్కీ, మార్పూరి మహేష్, దేవేంద్ర, శ్రీనివాసులునాయుడు పర్యవేక్షించారు.

కలికిరి విద్యుత్ డీఈఈగా శివయ్య

కలికిరి, సెప్టెంబర్టు 24: కలికిరి విద్యుత్ శాఖ డీఈఈగా శివయ్య బాధ్యతలు స్వీకరించారు. పీలేరు డీఈఈగా పనిచేస్తుండిన శివయ్యను కలికిరి డీఈఈగా బదిలీ చేశారు. కలికిరి డీఈఈగా వున్న శ్రీనివాసులును పుంగనూరుకు బదిలీ చేశారు.